# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శనివారం 29 నవంబర్ 2025




# ఎవరైతే బాగుంటుంది!

**గెలుపు గుర్రాల కోసం పార్టీల వెతుకులాట**

**అధికార పార్టీకి గ్రామాల నుండి వారి స్థాయిలో నాయకుల వినతలు...**

**ప్రతి గ్రామంలో సమావేశాలు చర్చోపచర్చలు**

**కోదాడ (నినాదం):** వాస్తవానికి పంచాయతీ ఎన్నికలు పార్టీలతో ఎలాంటి సంబంధం ఉండదు. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు పార్టీల గుర్తులపై జరగవు. కానీ అన్ని రాజకీయ పార్టీలు సర్పంచ్ ఎన్నికలను ఈ సారి ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ, కమ్యూనిస్టు పార్టీలు సైతం తమవర్గం వ్యక్తి, తాము బలపర్చిన వారిని సర్పంచ్ గా గెలవాలన్న కసిలో ఉన్నాయి. ఈ ఎన్నికల్లో తమకు అనుకూలమైన వ్యక్తి గెలిస్తేనే రానున్న రోజుల్లో జరిగే జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలను సైతం సులువుగా గెలుచుకు నేందుకు వీలుంటుందన్న భావనలో ఉన్నారు.

**ప్రతి గ్రామంలో ఇదే చర్చ!**

ఏ పార్టీ నుండి ఎవరెవరు పోటీ చేస్తారో అని చర్చలు అనంతగిరి మండలంలోని ప్రతి గ్రామంలో నలుగురు ప్రతిచోటా చర్చోపచర్చలు సాగుతూనే ఉన్నాయి. ఓటుకు ఇంత ఇయ్యాల్సి వస్తుంది, అంతియాల్సి వస్తుంది, ఇన్ని ఓట్లు ఒప్పందం చేసుకోవాల్సి వస్తుందని ప్రజల మధ్య చర్చలు సాగుతున్నాయి. పోటీ చేస్తామని చెబుతున్న నేతల యొక్క జీవన విధానం ను ప్రజలు పూర్తిగా గమనిస్తున్నారు., ఆయన క్యారెక్టర్‌ను గురించి, పరిశోధన చేస్తూ ప్రజలు చర్చించుకుంటున్నారు. కొందరు అభ్యర్థులు నేను కచ్చితంగా నిలబడతాను నన్ను ఆశీర్వదించండి అంటూ కొన్ని గ్రామాల్లో కొందరు అభ్యర్థులు అక్క, బావ, మామ, కాక, తాత, అమ్మమ్మ, నానమ్మ, చిన్నమ్మ, పెద్దమ్మ, అవ్వ, అన్న, తమ్మి, మిత్రమా అంటూ వరుసలు కలుపుతూ ఆప్యాయంగా పిలుస్తూ, పలకరిస్తూ ముఖ్యమైన వారి ఇంటికి వెళ్ళి కాలు మొక్కుతూ ఆశీర్వదించాలని ప్రాధేయపడుతున్నారు. కొన్ని గ్రామాలలో కొన్ని పార్టీలకు మేము పోటీ కూడా ఏ అభ్యర్థి కూడా ముందుకు రావడం లేదన్నట్లు ఉన్నాయి. వీలైతే ఆయా గ్రామాల్లో ఉన్న చిన్నచితక పార్టీలతో పొత్తులు పెట్టుకొని ముందుకు సాగాలని ఆయా పార్టీల ముఖ్య నాయకులు సూచిస్తున్నట్లు సమాచారం. గెలిచిన, ఓడిన పోటీ చేసిన పార్టీలోనే ఉండేవారికి టికెట్ ఇవ్వడానికి, గెలిచిన తర్వాత ఇతర పార్టీలకు వెళ్లే వారిని బలపరచొద్దని ఆయా పార్టీల ముఖ్యులు నాయకులు కిందిస్థాయి నాయకులకు సూచించినట్లు సమాచారం. వార్డు సభ్యులుగా పోటీ చేసే అభ్యర్థులు తమ కేటగిరీని వరుసగా ఏ వార్డుల్లో అనుకూలంగా ఉందో ఓటరు జాబితాను పరిశీలించి నిర్ణయించుకునే పనిలో నిమగ్నం అయ్యారు.



**ఏకగ్రీవాలకు ప్రయత్నాలు!**

ఎన్నికలలో పోటీకి పోతే భారీగా ఖర్చు అవుతుందని అంత ఖర్చు పెట్టడం దేనికి అని నాకు ఏకగ్రీవం చేస్తే గ్రామ అభివృద్ధికి ఆర్థికంగా సహకార ఇస్తానని అనంతగిరి మండలంలో ఓ గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఓ యువకుడు పార్టీ నేతలతో పేర్కొన్నారు. ఆ యువకుడు అధికార పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నాడు. పార్టీ తరపున నాకు మద్దతు ఇచ్చి అవకాశం కల్పిస్తే అవతల పార్టీ తరపున ఎవరు పోటీ లేకుండా చేసుకునే బాధ్యత నాదని, ఏకగ్రీవమైతే గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ఆర్థికంగా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపినట్లు సమాచారం... మరి కొంతమంది నాయకులు యువతకు అవకాశం ఇవ్వటంలో తప్పులేదు కానీ మరి పార్టీకి కొన్ని ఏండ్లుగా సేవ అందించామని అనేక కష్టనష్టాలను సవిచూసి పార్టీ గెలుపులో కృషి చేశామని... మరి మాకు కూడా అవకాశం ఇవ్వాలగా అంటూ వారు పేర్కొంటున్నారు... పోటీల నిలబడేందుకు పలువురు అభ్యర్థులు అధికార పార్టీ మండల నాయకులకు సమాచారం అందించారు. నేడు మండల కమిటీ సమావేశంలో ఏ గ్రామానికి పార్టీ తరఫున మద్దతు ఇవ్వనున్నారో తెల్లనుంది. ఏది ఏమైనప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికల్లో డబ్బు కొంతమేర పనిచేస్తున్నప్పటికీ అభ్యర్థి సమర్థత, క్యారెక్టర్, ఆయా పార్టీలు ఇచ్చే టికెట్టు ముఖ్య పాత్ర అనటంలో సందేహం లేదు. వందకో.. వేయి కో.. క్వాటర్ కో, ఫుల్లుకో ఆశపడి అమ్ముకోకుండా అమూల్యమైన ఓటును సమర్ధత కలిగిన, ప్రజలకు మేలు చేయాలన్న తపన ఉన్న నాయకులను సర్పంచ్, వార్డు మెంబర్ లను ఎన్నుకోవడం మంచిదని పలువురు సూచిస్తున్నారు.

# మచ్చ బొల్లారం డివిజన్ ఆదర్శవంతమైన డివిజన్‌గా తీర్చిదిద్దుతా

**కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్**



**అల్వాల్, నవంబర్ 28 (నినాదం) :** మచ్చ బొల్లారం డివిజన్ ను ఆదర్శవంతమైన డివిజన్ చేస్తానని కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ అన్నారు. 133 డివిజన్ మచ్చ బొల్లారంలోని రోడ్ నెంబర్ 2 లో 35. 5 లక్షల తో కూడిన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ మరియు కాలనీ ప్రెసిడెంట్ సత్తిరెడ్డి. కార్పొరేటర్ మాట్లాడుతూ తన డివిజన్లోని సమస్యలను శాశ్వత పరిష్కారం దిశగా ముందుకు పోతున్నామని తెలియపరిచారు. ఎన్నో రోజులుగా పెండింగ్ ఉన్న రోడ్లకు విముక్తి కలిగించటం వలన హర్షం వ్యక్తం చేసిన కార్యనివాసులు . ఈ కార్యక్రమంలో నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి ,లడ్డు సంపత్ యాదవ్ ,దిడ్ల స్వామి, వెంకటేష్ ,ఆనంద్, మధు ,దేవేందర్ కాలనీవాసులు రాయప్ప రెడ్డి, నర్సింగ్ యాదవ్ ,నిఖిల్ రెడ్డి, సర్వేష్ యాదవ్, సత్యనారాయణ ,చరణ్, అంతోని దాస్ ,వెంకటేష్ గౌడ్, ఎంఎస్ రెడ్డి, గిరిబాబు ,రమాదేవి, సూర్య కుమారి కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీవారిని దర్శించుకున్న డిసి



**అల్వాల్, నవంబర్ 28( నినాదం) :** శ్రీ శ్రీబాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం దేవాదాయ ధర్మాదాయ శాఖ దేవుని అల్వాల్ లో శ్రీవారి బ్రహ్మోత్సవాల భాగంలో శుక్రవారం పల్లకి సేవలో పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు. జిహెచ్ఎంసి అల్వాల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపులో పాల్గొన్నారు. శనివారం స్వామివారి తిరు కల్యాణోత్సవం జరుపుటకుసకలఏర్పాట్లు జరిగాయని ,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవ కార్యక్రమం తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించి శ్రీవారి కృపకు పాత్రులు కాగలరని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వంశపార్యంపర్య చైర్మన్ రాజా సంజయ్ గోపాల్ సైచ్చర్, ,ఆలయ ఈవో మఠం వీరేశం ,ఆచార్య విజయ సారథి , ఆలయ అర్చకులు రఘు పంతులు ,వంశీ పంతులు , శ్రీనివాస్పంతులు, రమణ పంతులు ఆలయ పునరుద్ధరణ కమిటీ సభ్యులు వెంకటరామిరెడ్డి, రామచంద్ర ,ఆలయ సిబ్బంది వెంకటరెడ్డి రాజు ,శ్రీకాంత్ భక్తులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న నిత్య అన్నదానం



**కోదాడ/అనంతగిరి(నినాదం):** తెలంగాణ శబరిమల గా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రసార సమితి సూచనలతో 58 రోజులపాటు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు పేరుపేరునా ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా 53 వ రోజు బుధవారం 155 పైగా అయ్యప్ప మాలదారులు పాల్గొని బిక్షను స్వీకరించారు. దాతలుగా యూఎస్ఏ కు చెందిన శంకర్ -శ్రావ్యంక ,సాయిప్రణవ్, సంవిత్ వ్యవహరించారు.. ఈ కార్యక్రమం లో కొండపల్లి వాసు గురుస్వామి, కొండపల్లి కిషన్ రావు,సంగబోయిన అంతయ్య, పాలిక నరసింహారావు కొమెర వెంకన్న,గాదం శ్రీను,పోలిశెట్టి నరసింహారావు,గాదం చిన లింగయ్య, మొగరపు వీరబాబు,తదితరులు పాల్గొన్నారు...

# డిఫాల్టర్ రైస్ మిల్లర్లు పెనాల్టీ చెల్లిస్తే కొత్త ధాన్యం పొందొచ్చు

**జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ సూచన**



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 28 (నినాదం) :** జిల్లాలో డిఫాల్టర్ జాబితాలో ఉన్న రైస్ మిల్లర్లు ప్రభుత్వానికి బకాయి ఉన్న సీఎంఆర్ తో పాటు పెనాల్టీ చెల్లిస్తే కొత్త ధాన్యం పొందవచ్చని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్ సూచించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ తన చాంబర్లో రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జిల్లా ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు ప్రభుత్వం నుండి ధాన్యం తీసుకొని తిరిగి సీఎంఆర్ రూపంలో బియ్యం సకాలంలో సమర్పించకుండా డిఫాల్ట్ జాబితాలో పడిన రైస్ మిల్లర్లు బకాయి ఉన్న సీఎంఆర్ తో పాటు పెనాల్టీ చెల్లిస్తే కొత్త ధాన్యం పొందవచ్చని సూచించారు. వంద శాతం సీఎంఆర్ తో పాటు, 25 శాతం, 12 శాతం పెనాల్టీ చెల్లిస్తే కొత్తగా ధాన్యం పొందడానికి అర్హత సాధించగలరని తెలిపారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని డిఫాల్ట్ జాబితాలో ఉన్న మిల్లర్లు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని సూచించారు. ఇప్పుడు కూడా అవకాశాన్ని వినియోగించుకోకుండా ఉన్నట్లయితే మిల్లులను నిబంధనల ప్రకారం జప్తు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, డిఎం జగన్మోహన్, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాలపై కాంగ్రెస్ సేవాదళ్ ప్రత్యేక దృష్టి

**జేఎంసి కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు గజ్వేల్ శంకర్**



**జవహర్ నగర్, నవంబర్ 28 (నినాదం):** కార్పొరేషన్ పరిధి లోని ప్రతి డివిజన్ ని సందర్శించి స్థానిక సమస్యలపై దృష్టి సారించి నివారణ చర్యలు చేపడతామని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు గజ్వేల్ శంకర్ తెలిపారు. కార్పొరేషన్ పరిధిలోని తొమ్మిదవ డివిజన్ సంతోష్ నగర్ కాలనీలో స్థానిక సేవాదళ్ నాయకులు పర్యటించి సమస్యలను పరిశీలిం చారు. స్థానిక ప్రజలు ఎదు ర్కొంటున్న సమస్యలు తెలుసుకొని పరిష్కరించారు. ఈ సందర్భంగా గజ్వేల్ శంకర్ మాట్లాడుతూ డివిజన్లో డ్రైనేజీ సమస్యలు, వీధి దీపాలు, రోడ్లు తదితర మౌలిక సదుపా యాల సమస్యలకు త్వరలోనే పరిష్కారం చూపుతామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని జవహర్ నగర్ అభివృద్ధికి కంకణ బద్ధులమై ఉన్నామని తెలిపారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ సర్వతో ముఖాభివృ ద్ధిని సాధిస్తుందని తెలిపారు. అనంతరం కాలనీలోని వివిధ గల్లీలను పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చా రు. ఈ కార్యక్రమంలో నాయకులు రఫీ, శ్రీహరి, కాలనీ ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాల కోసం కృషి చేస్తాం..

**బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు..**



**చేవెళ్ళ నవంబర్ 28(నినాదం):** భారతదేశంలో సామాజిక న్యాయం కోసం పోరాట చరిత్ర, మహాత్మ జ్యోతిరావు పూలే త్యాగం అత్యంత ప్రేరణాత్మకమైనదని, బీజేపీ సీనియర్ నాయకులు పాండురంగారెడ్డి చేవెళ్ల మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అత్తేల్లి అనంతరెడ్డి పేర్కొన్నారు.. శుక్రవారం మహాత్మా జ్యోతిరావ్ పూలే వర్ధంతిని పురస్కరించుకుని చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ సీనియర్ నాయకులు మాట్లాడుతూ పూలే అణగారిన వర్గాల కోసం, మహిళా విద్య కోసం తన జీవితం అంకితం చేసిన పూలే సమాజ సేవ అనిర్వచనీయం. సమానత్వ భావనకు ఆయన చేసిన కృషి దేశానికి దిశానిర్దేశని అన్నారు. నేటి యువత పూలే త్యాగం మరియు ఆశయాల కోసం కృషి చేయాలని అన్నా రు. ఈ కార్యక్రమంలో, కుంచం శ్రీనివాస్ మాణిక్య రెడ్డి, శార్వలింగం, కుమార్ గౌడ్ మిట్ట రంగ రెడ్డి కృష్ణ రెడ్డి పత్తి సత్యనారాయణ, చీర శ్రీనివాస్, అశోక్, గుడుపల్లి మధు సుధా రెడ్డి గాజులగూడెం శ్రీనివాస్ రెడ్డి గణేష్, మిట్టు, మహేందర్, రుషికేశ్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, జయసింహ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, మహేందర్ గౌడ్, రామచంద్రయ్య లక్ష్మీనారాయణ పెద్దోళ్ల కృష్ణ, మధుకర్ రెడ్డి పాగా వెంక టేష్ అల్లాడ అభిషేకర్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లిలో జ్యోతిరావు పూలే వర్ధంతి

**పాలేరు నవంబర్.28.(నినాదం) :** నేలకొండపల్లి మండల కేంద్రంలో శుక్రవారం జ్యోతిరావు పూలే,135, వర్ధంతి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మాదాసు వెంకన్న మాదిగ పూలే చిత్రపటానికి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ బీసీ కుల సంఘాలు రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగరవేయాలి

**మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి**





**చేవెళ్ళ నవంబర్ 28:(నినాదం):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపె లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పట్నం అవినాష్ రెడ్డి అన్నారు. శుక్రవారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల పరిధిలోని కేశవ గూడ హైతాబాద్, గొల్లూరు గూడా, సీతారాంపురం, లక్ష్మారావు గూడ, సర్దార్ నగర్, బోడంపహాడ్,తిర్మలాపురం తదితర గ్రామాలకు చెందిన సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేయబోయే ఆశావాహులు ఆయనను కలిశారు. ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి మాట్లాడుతూ సర్పంచ్ తోపాటు పంచాయతీ పాలకవర్గం గ్రామాల పురోగతికి పాటుపడేలా ఉండాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ప్రజలకు అందే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు వాటి ఫలాలు ప్రజలకు, పంచాయతీలకు సకాలంలో అందే విధంగా ఉండేవారే ఎన్నికల్లో పోటీ చేయాలని ఆయన సూచించారు. పంచాయతీ ఎన్నికలు వీలైనంతవరకు సజావుగా, మంచిగా జరిగేట్లు చూడాలని ప్రజలను ప్రలోభ పెట్టే విధంగా ఉండరాదని, అలాంటి నాయకత్వంతో రాజకీయాలతో పాటు గ్రామీణ వాతావరణం కలుషితం అవుతుందని తెలిపారు. వివిధ పార్టీలకు చెందిన పలువురు అవినాష్ రెడ్డి నాయకత్వంలో పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు నర్సింగ్ రావు సీనియర్ నాయకులు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు స్వప్న నరసింహారెడ్డి, నక్క శ్రీనివాస్ గౌడ్ ,సహకార సంఘం చైర్మన్ చల్లా శేఖర్ రెడ్డి, రమేష్ యాదవ్, కారు చెన్నయ్య, చాన్ భాయ్, దర్శన్, భూపాల్ రెడ్డి, పాండురంగ రెడ్డి, రాజేందర్ రెడ్డి, నర్సింలు, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నర్సింహారెడ్డి,మర్రెడ్డి, లక్ష్మయ్య,దర్శన్, రాంచంద్రారెడ్డి, యాదవరెడ్డి, వాసుదేవ్ రెడ్డి,సందీప్, మంగలి రాజు, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొంటున్నారు.

# ఆగం పాండు గురుస్వామి ఆధ్వర్యంలో వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ

**శ్రీ అయ్యప్ప స్వామి మహపడి పూజలో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్, కార్పొరేటర్ రావుల శేషగిరి**



**కుత్బుల్లాపూర్, నవంబర్28(నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, బాచుపల్లి శివాలయం వద్ద ఆగం పాండు గురు స్వామి ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ వేడుకలు అంగరంగ వైభవంగా వందల మంది భక్తుల మధ్య నిర్వహించారు. బాచుపల్లి శివాలయంలో ఆగం పాండు ముదిరాజ్ నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ వేడుకల్లో నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో పాటు తాజా మాజీ నాయకులు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ వేడుకలు అధ్యంతం భక్తి పారవష్యంతో ఓలలాడించారు. శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ వేడుకల సందర్భంగా పాల్గొన్న వందలాదిమంది అయ్యప్ప స్వామి మాల ధారణ స్వాములకు పలు రకాల స్వీట్లు ఆహార పదార్థాలతోపాటు పండ్లు వడ్డించారు. ఈ సందర్భంగా స్వామివారి మహా పడిపూజ వేడుకలకు హాజరైన నేతలందరికీ ఆగం పాండు గురు స్వామి స్వామివారి ప్రసాదం, భగవద్గీత పుస్తకమును అందజేశారు. ఆగం పాండు గురుస్వామి ఏర్పాటు చేసిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ వేడుకలు అలవైకుంటపురంలో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ వేడుకలు అంబరాన్నంటాయి. ఈ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీశైలం గౌడ్, బిజెపి నేత కార్పొరేటర్ రావుల శేషగిరిలో ముఖ్య అతిథులుగా హాజరై శ్రీ అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేమూరి రాములు గౌడ్, సత్యనారాయణ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, మాజీ కౌన్సిలర్ రాము గౌడ్, చెన్నారెడ్డి, షాకీర్ తో పాటు అయ్యప్ప స్వాములు , భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

**సిపిఎం మండల కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్**



**కుత్బుల్లాపూర్, నవంబర్ 28 (నినాదం) :** జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా సిపిఎం కుత్బుల్లాపూర్ మండల్ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం షాపూర్ నగర్ కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కీలు కానీ లక్ష్మణ్ మాట్లాడుతూ పూలే. 1827 ఏప్రిల్ 11న జన్మించి, 1890 నవంబర్28న మరణించాడు. పూలే కాలం నాటికి శూద్ర, అతిశూద్రులుగా పిలవబడుతున్న కింది వర్గాల వారి జీవితాల్లో ఉన్నదంతా చీకటే. వాళ్ల ముందున్నది ఏ దారీ తెలియని కీకారణ్యమే. ఆ చీకట్లోనే, ఆ అడవిలోనే చేతిలో విద్య అనే జ్యోతిని పెట్టుకుని భవిష్యత్తరాలకోసం కొత్తదారిని నిర్మించాడు పూలే. తరువాత అంబేద్కర్ అదే దారిలో నడిచాడు. పూలే ఆశయాలను రాజ్యాంగబద్ధం చేసి ఈ దేశంలో తరతరాలుగా అణిచివేతలో ఉన్న ప్రజలకు అన్ని రకాల హక్కులను ప్రసాదించగలిగాడు. ఇన్ని రకాల చట్టాలు, రాజ్యాంగ రక్షణలు ఉన్న ఈ అత్యాధునిక కాలంలోనే స్త్రీలు హింసనూ, వివక్షను అనుభవిస్తుంటే పూలే కాలంనాటికి వాళ్ల పరిస్థితి ఎంతగా దిగజారిపోయి ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. స్త్రీలు చదువుకోవటాన్ని ధర్మశాస్త్రాలు ఒప్పుకోవని, వారు చదువుకుంటే సమాజానికి కీడు దాపురిస్తుందని ఆనాటి పండితులు ప్రచారం చేసేవారు. అమాయకులైన ప్రజలు నమ్మేవారు. స్త్రీలతో పాటు శూద్రుల, అతిశూద్రుల పరిస్థితి కూడా ఇదే. చదువు లేకపోవటంవల్లనే పైన ఉన్న వర్గాలు ఈ ప్రజలను మోసం చేస్తున్నాయన్న సంగతిని తన జీవితానుభవాల ద్వారా పూలే గుర్తించాడు. అందుకే వారికి చదువు చెప్పి వాళ్లను చైతన్యం చేయాలనుకున్నాడు. ఈ దేశంలో చదువొక్కటే జీవితాలను మారుస్తుందని నమ్మిన మొట్టమొదటి సంస్కర్త మహాత్మా పూలే. చదువుకు, జ్ఞానానికి ఉన్న సంబంధాన్ని ఆయన గుర్తించాడు. అందరితోపాటు తన చదువు విషయంలోనూ బ్రాహ్మణవర్గం ఎట్లా కుట్రలు చేసిందో ఆయనకు తెలుసు కున్నారు అందుకే బ్రాహ్మణ వర్గం ఒకటే ఉన్నతంగా జీవిస్తూ మిగిలిన వర్గాలు అణగారిపోవటానికి దారితీస్తున్న ఇతర కారణాల గురించి ఆలోచించాడు. కుటుంబం మారాలంటే స్త్రీ చదువు కోవాలని భావించిన పూలే 1848లో మొట్టమొదటి అతిశూద్ర బాలికల పాఠశాల ప్రారంభించాడు. ఆ రోజుల్లో ఆడవాళ్లు చదువుకోవడం నిషిద్ధం కాబట్టి మహిళా ఉపాధ్యాయులు అందుబాటులో లేరు. ఈ కారణంగా మొదట తన భార్య సావిత్రిభాయికి చదువు నేర్పి ఆమెతో ఆడపిల్లలకు చదువు చెప్పించాడు. ఆ రకంగా ఈ దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయినిగా సావిత్రీభాయి పూలే నిలిచింది నిజానికి ఉపాధ్యాయ దినోత్సవం సావిత్రీ భాయి పేరు మీద జరగాలి. అగ్రవర్ణ భావజాలం గల మన నాయకులు ఆమె సేవలను గుర్తించలేదు. ఇలాంటి కుట్రలు స్వయంగా ఆమె కార్యరంగంలో ఉన్నప్పుడు కూడా చేశారు. ఆమె చదువుచెప్పటానికి పాఠశాలకు వెళ్తుంటే ఓర్వలేని పండితులు ఆమె మీద పేడనీళ్లు చల్లి తిట్టేవారు చంపుతామని బెదిరించేవారు. అయినా జ్యోతిరావు పూలే దంపతులు పేదలు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన పూలే వర్ధంతి సందర్భంగా అందరికీ విద్యా అవకాశాలు కల్పించాలని పోరాడవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు పసుల అంజయ్య, దేవదానం, కరుణాకర్, శీను, యాదవ రెడ్డి, నర్సింలు, మల్లారెడ్డి, సాధులు, భాష, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమమే ఊపిరిగా.."కెప్టెన్" పోరాటం

**కెసిఆర్‌తో కలిసి ఖమ్మం జైలుకు నాడు "కెప్టెన్"**

**నేడు దీక్షా దివస్**



**జమ్మికుంట, నవంబర్ 28 (నినాదం) :** ఆయన ఓ గొప్ప దేశభక్తుడు.. భారత సైన్యంలో చేరి యుద్ధాలు చేసిన ధీరుడు.. హరిత విప్లవ కర్షకుడు.. అభ్యుదయ రైతు.. ఓ విద్యావేత్త.. ఓ ప్రజా సేవకుడు.. తెలంగాణ ఉద్యమంలోనూ.. వయసును సైతం లెక్కచేయకుండా.. ముందడుగు వేసి వేలాది మందిని నడిపించిన స్ఫూర్తి.. ఆయనే మాజీ ఎంపీ కెప్టెన్ వొడితల లక్ష్మి కాంతారావు. విభిన్న రంగాలలో తన ప్రతిభాపాట వాలను ప్రదర్శించిన కెప్టెన్.. తెలంగాణ ఉద్యమంలోనూ ముఖ్య భూమిక పోషించారు. 2001లోనే ఉద్యమ అధినేత కెసిఆర్ పిలుపుకు అకర్షితుడై.. జలదృశ్యంలో నాడు తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీలో చేరారు. కరీంనగర్ సింహ గర్జన విజయవంతంలో కీలక భూమిక పోషించారు. తదనంతరం తెలంగాణ ఉద్యమ వ్యాప్తికి ఎంతగానో కృషి చేశారు. గ్రామ గ్రామాన సమావేశాలు నిర్వహించారు. కరీంనగర్ జిల్లా బి ఆర్ ఎస్ అధ్యక్షునిగా పనిచేశారు. ప్రజలను చైతన్య చేశారు. నాడు పోరుగడ్డ ఓరుగల్లులో ఆయన ఇల్లే ఉద్యమ కేంద్రమైంది. పూర్వ వరంగల్ కరీంనగర్ జిల్లాల్లో పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశారు. ప్రజాస్వామ్య బద్ధంగా తెలంగాణ సాధించాలనే సంకల్పంతో నాడు కెసిఆర్ ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించగా.. పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికల తో పాటు స్థానిక ఎన్నికల్లో, అలాగే మునిసిపల్ జిల్లా పరిషత్ మండల పరిషత్, గ్రామపంచాయతీ, సింగిల్ విండో ఎన్నికల్లో పార్టీ అధిక స్థానాలు గెలుచుకునేలా చేశారు. ముఖ్యంగా హుజురాబాద్ హుస్నాబాద్ నియోజకవర్గాల్లో గ్రామ గ్రామాన జెండా పెద్దలు కట్టించారు. పార్టీ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లారు. ఆయన కృషి ఫలితంగానే పాత హుజురాబాద్, కమలాపూర్, హుస్నాబాద్, హనుమకొండ నియోజకవర్గం పార్టీ పెద్ద ఎత్తున బలోపేతమైంది. ఏ ఎన్నిక జరిగిన గెలిచే పరిస్థితి వచ్చింది. అలాగే కెసిఆర్ రాజీనామాతో పలుచోట్ల వచ్చిన ఉప ఎన్నిక ల్లోను కెప్టెన్ ఇన్చార్జిగా ప్రచారం చేశారు. కెసిఆర్ ఎప్పుడు వచ్చినా హనుమకొండలో కెప్టె న్ నివాసంలోనే బస చేసేవారు. అక్కడే పార్టీ సమావేశాలు నిర్వహించేవారు. నాడు ధర్మపు రిలో ఎన్నికల ఇంచార్జిగా కెప్టెన్ పనిచేశారు. సిద్దిపేటలోని పనిచేశారు. కరీంనగర్ లోను కదం తొక్కారు. హైదరాబాదులో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో.. క్యాంపు వేసి ప్రచారం చేశారు. నాడు పార్టీ, కెసిఆర్ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభలకు ఇన్చార్జిగా వ్యవహరించారు. వరంగల్లో జరిగిన జనగర్జన సభ పెద్ద ఎత్తున కెప్టెన్ ఆధ్వర్యంలోనే విజయవంతం అయింది. లక్షలాదిమంది ఈ సభకు హాజరయ్యారు. కెసిఆర్ కెప్టెన్ కు హుజురాబాద్ నుండి పోటీ చేసే అవకాశాన్ని కల్పించారు. దాంతో ఆయన ఎమ్మె ల్యేగా గెలుపొందారు. అలాగే నాటి వైయ స్ రాజశేఖర్ రెడ్డి మంత్రివర్గంలోనూ పనిచేశారు. తెలంగాణ హామీని కాంగ్రెస్ పక్కన పెట్టడంతో కెసిఆర్ పిలుపుమేరకు నాడు మంత్రి పదవికి రాజీనామా చేసి మళ్లీ పోరాటంలోకి దిగారు.

**జైలుకెళ్ళిన కెప్టెన్..**

2009 నవంబర్ 29వ తేదీన కెసిఆర్ సిద్దిపేట ఆమరణ దీక్షకు కరీంనగర్ తెలంగాణ భవన్ నుండి బయలుదేరగా.. నాడు ఆయన వెంట కెప్టెన్ లక్ష్మీకాంతరావుతోపాటు నాయన నరసింహారెడ్డి కూడా ఉన్నారు. కెసిఆర్ తో పాటు కెప్టెన్ కూడా అరెస్టయ్యారు. కెప్టెన్ ను ఖమ్మం జైలుకు తరలించారు. నాడు కరీంనగర్లో అలాగే ఖమ్మం లో యుద్ధ వాతావరణం నెలకొంది. ఉద్యమం ఉవ్వెత్తున లేచింది. కెసిఆర్ దీక్షతో గ్రామ గ్రామాన సబ్బండ వర్ణాలు నాటి ఉద్యమంలో పాల్గొన్నాయి. ఉద్యమధాటికి, కెసిఆర్ దీక్షకు దిగివచ్చిన కేంద్రం నాడు మొదటిసారి తెలంగాణ ప్రకటన చేసింది. కేంద్రం సమైక్య వాదుల ఒత్తిడికి వెనకకు వెళ్లినా ఉద్యమం పెద్ద ఎత్తున కొనసాగింది. మిలియన్ మార్చ్, సకలజల సమ్మె, రాస్తారోకోలు, రైలు రోకోలు వంటి కార్యక్రమాలు విజయవంతం అయ్యాయి. కొవ్వెత్తిన జరిగిన ఉద్యమంతో 2014లో కేంద్రం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇవ్వక తప్పని పరిస్థితి ఏర్పడింది. బిల్లు పార్లమెంట్లో ఆమోదమైంది. తెలంగాణ సంబరాలు జరుపుకుంది. పార్టీ స్థాపించిన నాటి నుండి, మళ్లీ విడత ఉద్యమం ప్రారంభమైనప్పటినుండి కెప్టెన్.. కెసిఆర్ కు అండగా ఉన్నారు. ఆయనను ప్రతి అడుగులోనూ ప్రోత్సహించారు. కెసిఆర్ కెప్టెన్ అనుబంధం ఎంతో గొప్పది అని అందరూ చెప్తారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం 2016 నుండి 2022 వరకు కెప్టెన్ రాజ్యసభ సభ్యునిగా సేవలందించారు. కెసిఆర్ కు అంతరంగికునిగా కెప్టెన్ ఇప్పటికి పార్టీకి విధేయుడుగా ఉన్నారు. కెప్టెన్ కుమారుడు వొడితల సతీష్ కుమార్ నాడు హుజురాబాద్ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిగా, హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జిగా ఉద్యమంలో, దీక్షల్లో పాల్గొన్నారు. సతీష్ కుమార్ ఎమ్మెల్యేగా హుస్నాబాద్ నియోజకవర్గంలో 2014 నుండి 2023 వరకు పనిచేశారు. నాడు వెనుకబడ్డ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు. ఆయన కృషి, బి ఆర్ ఎస్ ప్రభుత్వ కృషి వల్లే నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి. కెప్టెన్ కుటుంబ సభ్యులు ఉద్యమకారులకు ఆశ్రయమించారు. అండగా నిలిచారు. దీక్షా దివస్ సందర్భంగా.. హుజురాబాద్ హుస్నాబాద్ హనుమకొండ కరీంనగర్ ప్రాంత వాసులు కెప్టెన్ సేవలను పోరాట స్ఫూర్తిని ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.

# పంచాయితీ ఎన్నికలలో గులాబీ దే విజయం

**గులాబీ శ్రేణులు ఐక్యమత్యంతో ముందుకు నడవాలి : కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**



**మునుగోడు, నవంబర్ 28 (నినాదం) :** పంచాయతీ ఎన్నికలలో విజయమే లక్ష్యంగా ముందు కెళ్లాలని మునుగోడు నియోజక వర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. కార్యకర్తలు ఐకమత్యంగా ఉండాలని, మరింత చురుకుదనంతో పని చేయాలని పిలుపునిచ్చారు. మునుగోడు మండల కేంద్రంలోని కార్యకర్త సమావేశంలో, ఆయన మాట్లాడుతూ, పంచాయతీ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం, ప్రజా సమస్యల పై ప్రభుత్వ వైఫల్యా లను ఎండగట్టాలని తెలిపారు. బి ఆర్ ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం నాయకులు కార్యకర్తలు ఐక్య మత్యంతో పనిచేయాలని సూచించారు. అలవి గాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీ వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు. కాంగ్రెస్ ద్రోహం పై ప్రతి గ్రామంలో బాకీ కార్డులను ప్రదర్శించాలని అన్నారు. సంపద దోచుకునేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చూస్తుందని ఈ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం ప్రజలు చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో సత్తా చాటాలి

**కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలకు వివరించాలి**

**రఘునాథపాలెం మండలం ముఖ్య నాయకుల సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**



**ఖమ్మం, నవంబర్ 27(నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని మాజీ మంత్రి అజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు రుణమాఫీ,రైతు భరోసా పేరుతో రైతులను నిండా నట్టేట ముంచిందని రైతులు యూరియా కోసం లైన్లలో నిలబడితే వారికి యూరియా ఇవ్వలేక రైతులను అవహేళన చేసిందని మేము కేంద్రానికి లేఖ రాశామని గొప్పలు చెప్పుకున్నారని అన్నారు. పంట నష్టపరిహారం లేదు,ఎరువులు విత్తనాలు ఇవ్వకపోగా వారు పండించిన పంటను కొనే దిక్కు కూడా లేదు. పత్తి పండించిన రైతులు గిట్టుబాటు ధర లేక నాసిరకం పేరుతో రైతులకు అన్యాయం చేస్తుందని అన్నారు. రైతు భరోసా కేసీఆర్ పది వేలు ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం పదిహేను వేలు ఇస్తామని హామీ ఇచ్చి అది కూడా ఇవ్వకుండా పన్నెండు వేలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. అది కూడా అందరికి ఇవ్వలేదు. మన బిఆర్ఎస్ ప్రభుత్వంలో మండలాలను విస్తరించి తండాలను గ్రామం పంచాయతీలు చేసిన ఘనత కేసీఆర్ గారిదేనని అన్నారు. నవంబర్ 29న జరిగే దీక్ష దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ మార్కెట్ చైర్మన్ రాజేసీ కృష్ణ,నగర అధ్యక్షులు పగడాల నాగరాజు,మండల అధ్యక్షులు వీరు నాయక్,ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బుల్,మాజీ గ్రంధాలయం చైర్మన్ ఖమర్,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ నాయకులు పల్లా రాజశేఖర్,మాజీ వైస్ ఎంపిపి గుత్తా రవి,మాజీ సర్పంచ్ హరిప్రసాద్, కార్పొరేటర్లు,మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటిసిలు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్మపురి మండల తపస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల ఏకగ్రీవ ఎన్నిక



**ధర్మపురి ప్రతినిధి, నవంబర్ 28 (నినాదం) :** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ధర్మపురి మండల శాఖ అధ్యక్షులుగా బోరపురెడ్డి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా మారంపల్లి రాజేష్ ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర శాఖ కార్యదర్శి రొట్టె శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం రోజున స్థానిక ఎస్. హెచ్ గార్డెన్ లో ఏకగ్రీవంగా జరుగగా ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి రొట్టె శ్రీనివాస్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను వెంటనే విడుదల చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ మినహాయింపు తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని చొరవ చూపాలని కోరారు. మండల ఉపాధ్యక్షులుగా: బండి ప్రవీణ్, బక్క శెట్టి రవీందర్. కోశాధికారిగా గడిపెల్లి కిరణ్ కార్యదర్శులుగా :కాశెట్టి వెంకటరమణ ,ఎస్ కన్నం నాయుడు సంయుక్త కార్యదర్శిగా బుగ్గారపు హరీష్ సహాయ కార్యదర్శులుగా సంద వెంకటేష్ ,ఎస్ రమేష్, చల్ల కృష్ణ, బి మల్లేష్ ,బి రాజయ్య , మహిళా బాధ్యులుగా ఇందారపు రమాదేవి, రొట్టె సరిత, కాశెట్టి శారద ,గడిపెల్లి అనూష, టి.రేవతి ,జి భాగ్యలక్ష్మి, ఏం. మమత లను ఎన్నికకాగా ,
జిల్లా కౌన్సిలర్లుగా బండి మహేష్ కాశెట్టి రమేష్ ,శీలం రాజేష్ కనపర్తి సంతోష్ కాశెట్టి శ్రీనివాస్ గొల్లపల్లి రాజేశ్వర్, గుండ రమేష్, ఎస్ విష్ణు, శ్రావణ్ తదితరులు ఎన్నికైనారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసింది

**భా.జ.పా పట్టణ అధ్యక్షుడు గాజు భాస్కర్**




**ధర్మపురి ప్రతినిధి, నవంబర్ 28 ( నినాదం) :** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తా అని చెప్పి కేవలం 17% శాతంకు కుదింపు చేసి బీసీలకు అన్యాయం చేసిందని భా.జ.పా పట్టణ అధ్యక్షుడు గాజు భాస్కర్ ఆరోపించారు. స్థానిక హరిత హోటల్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ ఆనాటి నెహ్రూ కాలం నుండి కాంగ్రెస్ పార్టీ బీసీ లకు అన్యాయం చేస్తూనే ఉందని కాకా కలేల్కర్ కమిషన్ ,మండల్ కమిషన్ , కామారెడ్డి బీసీ డిక్లరేషన్ , లను పక్కన పెట్టి బీసీలకు రిజర్వేషన్ ఫలాలు అందకుండా ఆపింది కాంగ్రెస్ పార్టీ యే అని ఆరోపించారు. బీసీలు రేవంత్ రెడ్డి ని ఆకాశానికి ఎత్తితే.. బీసీల పట్ల భస్మాసుర హస్తం అయ్యి బీసీ వర్గాలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. విద్య, వైద్య స్థానిక ఎన్నికల్లో బీసీ లకు అన్ని విధాలుగా రిజర్వేషన్లు ఇచ్చి బీసీలను ఆదుకుంటామని చెప్పి మోసం చేశారని రాష్ట్ర ప్రజల కోసం కాకుండా నెహ్రూ కుటుంబం కోసమే ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని విమర్శించారు. భారతీయ జనతా పార్టీ మాత్రమే బీసీల సంక్షేమానికి కట్టుబడి ఉందని బీసీ అభ్యర్థికే ముఖ్యమంత్రి పదవి ఇస్తానని పార్టీ హామీ కూడా ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. కంచన్ బాగ్ పొలిస్టేషన్ లో కృష్ణకాంత్ ఎస్సై పోలీసు అధికారి అయ్యప్ప మాల వేసుకున్నందున అతడిని సస్పెండ్ చేసి మెమో ఇవ్వడం తో పాటు తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన జీవో ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా బీసీలందరూ ఏకమై కాంగ్రెస్కు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంకు కేవలం హిందూ పండుగలు అప్పుడే ఆంక్షలు గుర్తుకు వస్తాయని ఇతర మతస్తుల పండగలప్పుడు రూల్స్ ఎందుకు గుర్తుకురావని ప్రశ్నించారు. రంజాన్ మాసంలో ముస్లిం అధికారులకు ప్రత్యేక సమయం కేటాయిస్తూ జారీ చేసిన సందర్భాలను గుర్తు తెచ్చుకోవాలని అన్నారు, అందరికి సమన్యాయం సమాన అవకాశాలు కల్పించాలి కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఓటు బ్యాంకు కోసం హిందూ సమాజాన్ని హేళన చేస్తూ హిందూ సమాజాన్ని ఆచారాలను , సంస్కృతిని పండుగలను దేవి దేవతలను అవమానిస్తూ వస్తుందని మండిపడ్డారు. సాక్షాత్తు తెలంగాణ హిందూ సమాజం ఇవన్నీ గుర్తుంచుకొని రానున్న రోజుల్లో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంకు బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బెజ్జారపు లవన్, సీనియర్ నాయకులు నలమాసు వైకుంఠం, బండారి లక్ష్మణ్ ,స్తంభంకాడి శ్యామ్, ప్రధాన కార్యదర్శి తిరుమందస్ సత్య నారాయణ , కమెరా ప్రభాకర్ ,ఓడేటి అంజన్న, కోడుగంటి కిరణ్, ఉపాధ్యక్షులు అప్పం మల్లేష్, వెలగందుల ప్రణీత్ ,సుంకు మధుసూదన్ ,కార్యదర్శులు ఠాగూర్ రాకేష్, కలకోట రాజు, మండలోజి సూరజ్ ,బండారి చేతన్,మరియు తదితరులు పాల్గొన్నారు

# జల వనరుల గణన ప్రారంభం



**ధర్మపురి ప్రతినిధి, నవంబర్ 28 (నినాదం) :** నీటి వనరుల గణనపై క్షేత్రస్థాయి శిక్షణ ధర్మపురి మరియు బీర్పూర్ మండలంలో ఉన్న చిన్న నీటి వనరుల లెక్కను పగడ్బందీగా శాస్త్రీయంగా చేపట్టాలని సిపిఓ సత్యం పేర్కొన్నారు. శుక్రవారం ధర్మపురి రైతు వేదికలో అన్యుమరేటర్లకు చిన్న నీటి వనరుల గణనపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రెండు మండలాల్లో గల చెరువులు , కుంటలు వాగులు లిఫ్ట్ ఇరిగేషన్ నీటి నిల్వ ప్రాంతాలు బోర్వెల్స్ తో సహా జల వనరుల వనరులకు సంబంధించిన అన్నివివరాలు క్షేత్రస్థాయి లో పరిశీలించి పోటోలతో కూడిన వివరాలు సేకరించాలని సూచించారు . 2000 హెక్టార్ల లోపు భూమికి సాగునీరు అందించే చెరువుల తో సహా అన్ని వివరాలను సర్వే సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లి నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ సత్యం,తహసీల్దార్ శ్రీనివాస్, తహసీల్దార్ సుజాత, డివైఎస్ఓ రామకృష్ణ, ఎంపీఎస్ఓ అశ్విని, బీర్పూర్ గిర్దవర్ లు రాహుల్, శ్రీనివాస్, జీపీలు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



# చెక్ డాం నిర్మాణం నాణ్యత లేదని కొంతమంది చేసిన ఆరోపణలను ఖండిస్తున్నాం

**చెక్ డాం పేల్చి వేసిన బాధ్యులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**మాజీమంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, హుజురాబాద్ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**కరీంనగర్, నవంబర్ 28(నినాదం) :** తనుగుల చెక్ డ్యామ్ పేలుడు ఘటనపై జ్యూడిషియల్ ఎంక్వయిరీ వేసి నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు మాజీమంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ శుక్రవారం రోజున బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి జిల్లా కలెక్టర్ పమేల సత్పతిని వారి కార్యాలయంలో కలిసి పేలుడు ఘటనకు సంబంధించి నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని వారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ,ఇటీవల జమ్మికుంట మండలం తనుగుల గ్రామ శివారులోని మానేరు నదిపై గల చెక్ డ్యామ్ ను ఇసుక మాఫియాకు చెందిన కొందరు చెక్ డ్యాంను పేల్చి వేశారని.. ఈ ఘటనకు సంబంధించి జ్యూడీషియల్ ఎంక్వయిరీ వేసి ఘటనకు బాధ్యులైన వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించినట్టు తెలిపారు. మాజీ మంత్రి హరీష్ రావు, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు పార్టీ బృందం ఆధ్వర్యంలో గత మంగళవారం రోజున చెక్ డాం పరిశీలనకు వెళ్లామని. ప్రమాదవశాత్తు జరిగిన ఘటన కాదని. ఎవరో కావాలనే పేల్చినట్టు ఆనవాళ్లు లభించాయని భావించి ఘటనకు పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని,జిల్లా కలెక్టర్ ను కలిసి జ్యుడీషియల్ ఎంక్వయిరీ కోరామని అన్నారు. ఈ ఘటనపై డిఇ పోలీసులకు ఫిర్యాదు చేస్తే ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఇప్పటివరకు ఈ కేసులో ఎలాంటి పురోగతి లేదని ఇట్లా అయితే బాధ్యులు తప్పించుకునే అవకాశం ఉంటుందని భావించి ప్రభుత్వంపై ఇటు అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చే విధంగా ఈ కార్యక్రమం చేపట్టినట్టు పేర్కొన్నారు .అదేవిధంగా ఫోరెన్సిక్ ల్యాబ్ రిపోర్టును కూడా బహిర్గతం చేయాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావు ఎమ్మెల్యేల బృందంతో కలిసి త్వరలోనే రాష్ట్ర డిజిపి కి ఫిర్యాదు చేస్తామని. అవసరమైతే ఢిల్లీకి వెళ్లి కేంద్ర హోంశాఖ మంత్రికి కూడా ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

చెక్ డ్యాములు అనేవి రాష్ట్ర, దేశ సంపదని.. ఈ సంపదను ధ్వంసం చేస్తే అతిపెద్ద నేరంగా పరిగణించి ఘటనకు పాల్పడిన బాధ్యులను కఠినంగా శిక్షించాలన్నారు. చెక్ డాం నిర్మాణం నాణ్యత లేదని కొంతమంది చేసిన ఆరోపణలను ఖండిస్తున్నామని.. లక్ష క్యూసెక్కుల వరద ప్రవాహాన్ని కూడా తట్టుకొని నిలబడి వరద లేని సమయంలో కూలిపోవడం ఇది కచ్చితంగా పేల్చివేసినట్టే భావిస్తున్నామన్నారు.

అక్కడి స్థానిక రైతులు కూడా అర్ధరాత్రి పెద్ద శబ్దం వచ్చి డ్యాం పేలిపోయినట్టు తెలిపారని గుర్తు చేశారు. గతంలో హుస్సేనిమియా వాగు పై చెక్ డ్యామ్ ను పేల్చివేతకు ప్రయత్నించిన నిందితులను స్థానిక ప్రజలు పట్టుకొని పోలీసులకు అప్పచెప్పారని..వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారిని ప్రభుత్వం కటినంగా శిక్షించి ఉండి ఉంటే ఇప్పుడు
ఈ ఘటన జరగకపోయేదని అన్నారు.

ఇట్లా పేలుళ్లకు పాల్పడితే రాష్ట్రం లో ఒక చెక్ డ్యాం కూడా మిగలదన్నారు. ఇసుక ఎక్కడ ఉంటే అక్కడ పేలుళ్లు జరుగుతున్నాయన్నారు. చెక్ డ్యాంలు రాష్ట్ర దేశ సంపద అని వాటిని పేల్చివేస్తే అతి పెద్ద నేరంగా పరిగణించి దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక గొప్ప కార్యక్రమం తీసుకొని కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ప్రాజెక్టులలో నీరు నింపారని. అప్పుడే కరీంనగర్ జిల్లాలో 27 చెక్ డ్యాం ల నిర్మాణం చేపట్టారని.. పారే నీరును నిలిపి నిలిచి ఉన్న నీరు భూమిలోకి ఇంకే విధంగా చెక్ డాంల నిర్మాణం చేపట్టి నీరు భూమిలోకి ఇంకే విధంగా చర్యలు తీసుకున్నారని.. తద్వారా భూగర్భ జలాలు పెరిగి రైతులకు నీటికీ కొదవ లేకుండా భూమికి బరువైనంత పంటలు పండించిన విషయాన్ని గుర్తు చేశారు. మా ప్రభుత్వ హయాంలో నిర్మాణాలు చేపడితే.. ఈ ప్రభుత్వంలో కూల్చివేతలు పేల్చివేతలు జరుగుతున్నాయని విమర్శించారు.

ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, చెక్ డ్యాం ను పేల్చినట్టు ఆనవాళ్లు ఉన్న వీడియోలు కాంగ్రెస్ నాయకులే నాకు పంపారని. అక్కడి ప్రజలు కూడా పెద్ద శబ్దం వచ్చి డ్యాం పేలిపోయినదని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. పేలుడు ఘటనకు సంబంధించిన బాధ్యులను గుర్తించి కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల వెంట హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీవి రామకృష్ణ, నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ కార్పొరేటర్ లు ఐలెందర్ యాదవ్, ఎడ్ల అశోక్, జంగిలి సాగర్, దుర్శేడ్ మాజీ ఉప సర్పంచ్ సుంకిశాల సంపత్ రావు, నాయకులు కర్ర సూర్య శేఖర్, నేతి రవివర్మ, మీడిదొడ్డి నవీన్, వోడ్నాల రాజు , పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, చేతి చంద్రశేఖర్, రాజు, ఆరే రవి, నాయకురాలు గంటల రేణుక పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శనివారం 29 నవంబర్ 2025


### టిసిఏ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలు

**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 28.(నినాదం):**
తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలను (ది తెలంగాణ గోల్డ్కప్) వచ్చే నెల మొదటి వారంలో నిర్వహించడానికి నిర్ణయించినట్లు, టీసీఏ నిర్మల్ జిల్లా అధ్యక్షులు బోస్లే బాజీరావు పటేల్, ప్రధాన కార్యదర్శి మురళి, జట్టు కోచ్ రామరాజ్ టీసిఏ మీడియా మెంబర్ మణికేత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు జిల్లా, జోనల్ అనంతరం రాష్ట్ర స్థాయిలో ఉంటాయని పేర్కొన్నారు. ఈ పోటీల్లో పాల్గొనడానికి జిల్లా స్థాయిలో ఈనెల 30 ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రం లో గండి రామన్న సాయి బాబా దేవాలయం సమీపంలో గల ప్రత్యేక శిక్షణ కేంద్రంలో క్రికెట్ ఎంపికలు ఉంటాయని తెలిపారు.క్రీడాకారుల వయసు 23 సంవత్సరాల లోపు ఉండాలని, క్రికెట్ కిట్, వైట్ డ్రెస్తో మరియు ఆధార్ కార్డుతో ఎంపికకు హాజరుకావాలని ఆయన కోరారు. మరిన్ని వివరాల మేరకు 9912939724 / 9613131143 నెంబర్లని సంప్రదించాలని సూచించారు.

### కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరిన లక్ష్మణ్ చందా మండల నాయకులు




**నిర్మల్ ప్రతినిధి, నవంబర్28.(నినాదం):**
లక్ష్మణచందా మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు వడ్యాల్ గ్రామానికి చెందిన గై. శ్రీనివాస్, తాజా మాజీ వార్డు మెంబర్ సాగర్, కనకాపూర్ గ్రామ నాయకులు తిరుపతి తో పాటు పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీ లో చేరారు. ఈ మేరకు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, కేంద్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు గడప గడపకు చేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిన్నయ్య, తాజా మాజీ ఎంపీపీ అడ్వాల రమేష్, మండల నాయకులు లక్ష్మణ్, గోవర్ధన్, లింగాగౌడ్, రమణ గౌడ్, వేణుగౌడ్, గంగాధర్ తో పాటు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఆన్‌లైన్ బెట్టింగ్ గ్యాంగ్‌పై టాస్క్‌ఫోర్స్ దాడి
#### - ఐదుగురు అరెస్ట్



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 27 (నినాదం):**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండలంలో అక్రమంగా కొనసాగుతున్న ఆన్‌లైన్ బెట్టింగ్ కార్యకలాపాలపై జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు శుక్రవారం మెరుపు దాడి చేశారు. ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి రూ. 65,270 నగదు మరియు ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్ తెలిపిన వివరాల ప్రకారం ?దహెగాం మండలంలోని ఐనాం గ్రామ శివారులో కొంత మంది యువకులు టోకెన్ పద్ధతిలో కొత్తరకం ఆన్‌లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేసినట్లు జిల్లా టాస్క్‌ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్ తెలిపారు. నిందితులు 1 నుండి 100 వరకు గల టోకెన్లను ఉపయోగించి ఈ జూదాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికల్లో లైవ్ వీడియోలు పోస్ట్ చేస్తూ, తమ టోకెన్లకు పెద్ద మొత్తంలో ప్రైజ్ మనీ వస్తుందని ప్రజలను నమ్మించారన్నారు. ?పెద్ద మొత్తంలో లాభాలు వస్తాయనే ఆశ చూపించి వారి నుండి డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు..?ప్రతి టోకెన్‌ను సుమారు రూ. 1000 చొప్పున అమ్ముతున్నారని తెలిపారు. వీరి వద్ద నుండి రూ. 65,270లు నగదు, ?5 మొబైల్ ఫోన్లు, ?స్టీల్ బాక్స్ మరియు టోకెన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ?ఈ జూదంతో సంబంధం ఉన్న పెరుగు వినోద్,? గోమసా హరిదాస్, ?జుమ్మిడి వసంత్,? కొండగుర్ల నాగేందర్,? దుర్గం వెంకటేష్ పై కేసు నమోదు చేసి, అరెస్టు చేసినట్లు సిఐ వివరించారు. ?ఈ దాడిలో సీఐ రాణా ప్రతాప్‌తో పాటు ఎస్ఐ రాజు కందూరి, పోలీసు సిబ్బంది మహ్మూద్, విజయ్, రమేష్, శేఖర్ పాల్గొన్నారు.

### జడ్పీ సీఈఓ గోవింద్ ను సన్మానించిన జిల్లా అధికారులు



**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 28.(నినాదం):**
ఈ నెలాఖరుతో పదవీ విరమణ చేయబోతున్న జిల్లా పరిషత్ సీఈవో గోవింద్ ను పలువురు జిల్లా అధికారులు సన్మానించారు. శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు జెడ్పి సీఈఓ కు శాలువాలతో సన్మానించి, పూల మొక్కలను అందజేశారు. ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ, జెడ్పి సీఈవోగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. పదవి విరమణ అనంతరం తన జీవితం మొత్తం కుటుంబ సభ్యులతో కలిసి, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ జీవరత్నం, జిల్లా ఖజానా అధికారి సరోజ, సహా పలువురు జిల్లా అధికారులు, పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### కాగజ్ నగర్‌లో దొంగల బీభత్సం
#### పట్టపగలే వృద్ధురాలి మెడలోంచి 2 తులాల బంగారం అపహరణ

**కాగజ్ నగర్ నవంబర్ 28(నినాదం):**
కాగజ్ నగర్ పట్టణంలోని వార్డ్ నెంబర్ 14 ద్వారకనగర్‌లో పట్టపగలే అత్యంత దారుణమైన చోరీ ఘటన చోటుచేసుకుంది. ఒక వృద్ధురాలు ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో దొంగలు ఇంట్లోకి చొరబడ్డారు.ఎవరూ లేని సమయం చూసి ఇంట్లోకి ప్రవేశించిన దొంగలు చిలుక వీరమ్మ అనే వృద్ధురాలి మెడలో ఉన్న రెండు తులాల బంగారు గొలుసును బలవంతంగా లాక్కొని పరారయ్యారు. పట్టపగలే ఈ ఘటన జరగడంతో స్థానికులు, ముఖ్యంగా వృద్ధులు ఒంటరిగా ఉన్న మహిళలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు బాధితురాలు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి సంఘటన స్థలాన్ని పరిశీలించి చేస్తున్నామని తెలిపారు ఇది ఇలా ఉంటే ఇటీవలే బంగారు ఆభరణాలకు మెరుగులు దిద్దుతామంటూ గత వారంలో ఒక వృద్ధురాలు చెవి కమ్మలు గొలుసు తీసుకొని దొంగల ముఠా పరారయ్యారు వాటి విలువ సుమారు రెండు లక్షలపైగా ఉంటుందని ఆ వృద్ధురాలు తెలిపారు వరస దొంగతనా ల తో వృద్ధురాలు బమ్మెలెత్తిపోతున్నారు దొంగలు కూడా ఎక్కువగా ఒంటరి మహిళలు వృద్ధురా లనే టార్గెట్ చేస్తూ దొంగతనాలు చేస్తున్న ఘటనలు ప్రజలు భయాందోళనచెందుతున్నారు.

## హిల్ట్ పాలసీ పై మంత్రికి బహిరంగ చర్చకు సవాల్ విసిరిన ఏలేటి



**నిర్మల్ ప్రతినిధి, నవంబర్ 28.(నినాదం):**
హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్ ఫర్మేషన్ పాలసీ ప్రతిపక్షాలకు అర్థం కాలేదనడం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి దివాళాకోరుతనానికి నిదర్శనం అని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ విధానంలో పారదర్శకత ఉంటే, దానిపై చర్చించేందుకు అసెంబ్లీని ఎందుకు సమావేశపరచడం లేదని అన్నారు. - హిల్ట్ పాలసీ అత్యంత పారదర్శకంగా ఉందని, ఎలాంటి కుంభకోణానికి అస్కారం లేదంటున్న మంత్రి ఉత్తమ్, ఈ విధానంపై బహిరంగ చర్చకు సిద్ధమా అని మహేశ్వర్ రెడ్డి సవాల్ విసిరారు . ఓపెన్ డిబేట్ కు మంత్రి సిద్ధపడితే శనివారం ఉదయం 11 గంటలకు అసెంబ్లీ మీడియా పాయింటులో జర్నలిస్టుల సమక్షంలో చర్చకు తాను సిద్ధం అని తెలిపారు. లేదంటే డేట్, టైమ్, వేదికను మంత్రి ఖరారు చేసినా తనకు అభ్యంతరం లేదన్నారు. ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధమే అని సవాల్ విసిరారు.- హిల్ట్ పాలసీ కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా తెచ్చింది కాదని, దీనిపై గతబీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే చర్చ జరిగిందంటున్న మంత్రి ఉత్తమ్ ... బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతిని, అక్రమాలను ఆదర్శంగా తీసుకుంటున్నారా. బీఆర్ఎస్ హయాంలో పారిశ్రామిక భూముల బదలాయింపులలో జరిగిన తప్పిదాలను బయటపెడుతామని మీ క్యాబినెట్ సబ్ కమిటీ సహచరులైన భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు మాట్లాడారు కదా, మరి ఎందుకని బయటపెట్టడం లేదు. బీఆర్ఎస్ పెద్దలతో మీకున్న మ్యాచ్ ఫిక్సింగ్ ఏంటి అని ప్రశ్నించారు.- హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా, ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకే పరిశ్రమలను నగరం బయటకుపంపుతున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ చెప్పారు. సరే, పరిశ్రమలను ఎక్కడికి తరలిస్తున్నారో, వారికి ఎక్కడ భూములను కేటాయించారో ఎందుకని చెప్పడం లేదన్నారు.- పరిశ్రమలకు చెందిన 9,292 ఎకరాల భూముల్లో నిర్మాణాలు చేసుకోవచ్చంటూ, వాటిని ఆ ల్యాండ్ ఓనర్లకే అడ్డికి పావుశేరు ధరలకే ఎందుకు కట్టబెడుతున్నారు. రూ 6 లక్షల30 వేల కోట్ల విలువైన భూములను కేవలం రూ. 5 వేల కోట్లకే కట్టబెట్టడం కుంభకోణం కాక మరేంటని ప్రశ్నించారు. - రూ.ఆరు లక్షల 29 వేల కోట్ల కుంభకోణంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో సహా మొత్తం క్యాబినెటుకు, కాంగ్రెస్ హైకమాండ్ పెద్దలకు భాగస్వామ్యం ఉంది. కాంగ్రెస్ సర్కార్ చేస్తున్నది ల్యాండ్ కన్వర్షన్ కాదు, ల్యాండ్ లూటీకి పాల్పడుతోంది. రాష్ట్రాన్ని ల్యాండ్ లూటీ మాఫియా రాజ్యమేలుతోంది. సీఎం రేవంత్ రెడ్డి ల్యాండ్ లూటీ మాఫియా డాన్ లా, మంత్రులు ల్యాండ్ లూటీ గ్యాంగ్ స్టర్లుగా వ్యవహరిస్తున్నారు. హిల్ట్ పాలసీలో ఎలాంటి అవినీతి లేదంటున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి దమ్ముంటే సీఎం రేవంత్ రెడ్డి ని ఒప్పించి తక్షణమే అసెంబ్లీని సమావేశపరచాలి. అసెంబ్లీలో చర్చించిన తర్వాతే హిల్ట్ పాలసీని అమలు చేయాలి. ఈ పాలసీని అమలు చేసేందుకు జారీ చేసిన జీవో-27ను తక్షణమే రద్దు చేయాలి. లేదంటే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈ పాలసీ రద్దుకు భారీ ఉద్యమం చేపడతామని మహేశ్వర్ రెడ్డి

## నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 28(నినాదం):**
2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లాలోని కెరమెరి, జైనూరు, సిర్పూర్(యు), లింగాపూర్ మండలాలను సందర్శించి, సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులతో మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలన్నారు. నామినేషన్ పత్రాల ధృవీకరణ, అభ్యర్థుల వివరాల నమోదు, అవసరమైన రికార్డుల నిర్వహణ అంశాలను పకడ్బందీగా నిర్వహించాలని, అభ్యర్థులు, ప్రతినిధులు, ప్రజల రాకపోకలు సజావుగా ఉండేలా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా అమలు చేయాలని, నామినేషన్ కేంద్రాల వద్ద అనవసర గుంపులు, ప్రచారాలు, పోస్టర్లు, బ్యానర్లు లేకుండా చూడాలని, పోలీస్ శాఖతో కలిసి సమన్వయం చేసుకుంటూ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నామినేషన్ సమయంలో ఏ విధమైన చట్టవిరుద్ధ చర్యలు, అడ్డంకులు చోటు చేసుకోకుండా, శాంతి భద్రతల విషయంలో సున్నితమైన గ్రామాలు/వార్డులను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. నామినేషన్ ప్రక్రియలో ప్రతి దశను అత్యంత జాగ్రత్తగా పర్యవేక్షించాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణలో ఎన్నికల కమిషన్ జారీ చేసిన నియమాలకు లోబడి వ్యవహరించాలని, నామినేషన్ పత్రాల స్వీకరణ, నామినేషన్ల పరిశీలన, అభ్యర్థుల ప్రకటన, గుర్తుల కేటాయింపు ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. నిర్ణీత గడువులోగా వచ్చిన దరఖాస్తులను మాత్రమే స్వీకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### నామినేషన్ కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎన్నికల అబ్జర్వర్ శ్రీనివాస్



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, నవంబర్ 28(నినాదం):**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా గ్రామపంచాయతీ ఎన్నికల అబ్జర్వర్ శ్రీనివాస్, డిఎల్పిఓ ఉమర్ హుస్సేన్ శుక్రవారం వాంకిడి, బెండార నామినేషన్ కేంద్రాలను సందర్శించారు. ఇప్పటివరకు వచ్చిన నామినేషన్లు, భద్రత సదుపాయాలు పరిశీలించారు.ఎన్నికల ప్రక్రియ సజావుగా, ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. వాంకిడి మండలములో ఏర్పాటు చేసిన ఎస్ఎస్టి చెక్ పోస్ట్ కేంద్రాన్ని సందర్శించారు. వీరి వెంట ఎంపీడీవో జావీద్, సంబంధిత గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## రైతు రాజ్యం అంటే ఇదేనా..?



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 28 (నినాదం)** ప్రభుత్వ పెద్దలు రైతులను రాజులను చేస్తామని చెబుతారు.. కాని ఆరుగాలం శ్రమించిన పంటను కొనకుండాఎండలో కూర్చోబెట్టి వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారని బీసీ పొలిటికల్‌జేఏసీ స్టేట్ ఛైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ ఆవేదన వ్యక్తంచేశారు.శుక్రవారం ఆయన పెబ్బేరు మార్కెట్ యార్డులోని కొనుగోలు కేంద్రంలోరైతుల కల్లాలను, తూకాలను పరిశీలించి మాట్లాడారు. నెల రోజుల నుంచి రైతులుకొనుగోలు కేంద్రంలో వడ్లను ఆరబోసుకుంటే కొనే దిక్కులేదనివాపోయారు.కొందరివి ఇన్ని రోజులకు తూకాలు అవుతుంటే రైతులను అమాయకులను చేసి43, 42 కిలోలు తూకం చేస్తున్నారని, ఈ విషయమై సివిల్ సప్లయ్ డీఎంనువిచారించగా 40 కిలోల 600 గ్రాములు మాత్రమే తూకం చేయాలని చెబుతున్నారనిఅన్నారు.కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, సివిల్ సప్లయ్ అధికారులు,మిల్లర్లు, ప్రజాప్రతినిధులు రైతులను నిండా మోసం చేస్తున్నారనిమండిపడ్డారు.మంత్రులు, ఎమ్మెల్యేలు రోజూ ఏసీ కార్లల్లో తిరుగుతున్నారు..ఎండలోకష్టపడుతున్న రైతులను మాత్రం గాలికొదిలేశారని, పీఏసీఎస్ ఛైర్మన్ ఇక్కడికివచ్చి గల్ల పట్టి ఎక్కువ తూకం ఎందుకు వేస్తున్నారని అడగాల్సింది పోయి ఏదీపట్టించుకోకపోవడం శోచనీయమని అన్నారు. ఇక్కడ లారీల సమస్య కూడా ఉందని,ట్రాన్స్ పోర్టు కాంట్రాక్ట్ పద్ధతిలో లారీలు పంపిణీ చేయడం కోసం అనుమతిపొందిన వ్యక్తులతో నిజంగా లారీలు ఉంటే ఎందుకు ధాన్యం త్వరగా తరలించడంలేదని ప్రశ్నించారు. కేవలం తమకు ఉన్న పలుకుబడితో పైరవీలు చేసి ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్ట్ పొందడం వల్ల నేడు ఈ పరిస్థితి ఉత్పన్నమవుతుందని ఆయనఅనుమానం వ్యక్తం చేశారు.ఇకనైనా ఉన్నతాధికారులు మేల్కొని త్వరగా ధాన్యంకొనుగోలు చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి నాయకులు వివి గౌడ్, దేవర శివ, వడ్డెరాజు, రమేష్ గౌడ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఆచార్య చందా కాంతయ్య శ్రేష్ఠి జయంతి ఉత్సవాలు



**వరంగల్ నవంబర్ 28 ( నినాదం ) :** వరంగల్ లోని దేశాయిపేట రోడ్ లోని సీకేఎం గవర్నమెంట్ కళాశాల లో ఆచార్య చందాకాంతయ్య శ్రేష్టి 121 జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ధర్మారెడ్డి మాట్లాడుతూ చందా కాంతయ్య గొప్ప సామాజికవేత్త , సంఘసంస్కర్త , వరంగల్ లోని పేద విద్యార్థులకు ఉన్నత విద్య కోసం చందా కాంతయ్య మెమోరియల్ కళాశాలలను పేద ప్రజల కోసం సి కె ఎం ఆస్పత్రి స్థాపించి అనేకమందికి బాసటగా నిలిచాడని కొనియాడారు. కాంతయ్య పెద్ద కూతురు జననం సమయంలో నిజాం సర్కారియా హాస్పిటల్ ఇప్పటి చందా కాంతయ్య మెమోరియల్ ప్రసూతి దవాఖానలో గర్భిణీలకు కనీస అవసరాలు లేని పరిస్థితిని చూసిన కాంతయ్య రోగుల కోసం రెండు జనరల్ వార్డులు, నర్సులు, డాక్టర్ల కోసం క్వార్టర్లు నిర్మించాడు. 1994లో కాళోజీ సోదరులు మాదిరాజు రామకోటేశ్వరరావు, వద్దిరాజు రాజేశ్వరరావు, తాండ్ర వెంకట రామ నర్సయ్యలతో కలిసి 50వేల రూపాయలతో ఆంధ్ర విద్యాభివృద్ధిని పాఠశాల ఏర్పాటు చేశాడు. నగరంలో భక్తి వాతావరణం ఏర్పాటు చేయడం కోసం బ్రహ్మశ్రీ మల్లాది చంద్రశేఖర శాస్త్రి వంటి పండితుల చేత ఆంధ్ర విద్యాభివృద్ధిలో, వరంగల్ లోని ఇతర ప్రాంతాలలో భారత భాగవతో ఉపన్యాసాలను చేయించేవాడు. సిద్దేశ్వర ఆలయంలో జ్ఞాన మందిరం , రాధాస్వామి సత్సంగ్ కోసం ఒక భవనం కట్టించాడు. గాంధీజీ వరంగల్ కు వచ్చినప్పుడు భార్య రోహిణి అమ్మ వంటిపై ఉన్న నగలను, హైదరాబాద్ ఆంధ్ర మహిళా సభలో జరిగిన కార్యక్రమానికి వచ్చిన జవహర్ లాల్ నెహ్రూ గారికి 5000 రూపాయల విలువచేసే ముత్యాల హారం విరాళంగా ఇచ్చాడన్నారు. వరంగల్ లో ఇంటర్మీడియట్ చదువుకున్న పేద విద్యార్థులు ఉన్నత విద్య చదువుకోవాలని 1967 సంవత్సరంలో సీకేఎం డిగ్రీ కళాశాలను స్థాపించుట కొరకై లక్ష రూపాయల విరాళం అందజేసి పేద విద్యార్థులకు అండగా నిలవడం జరిగింది. ఈయన సామాజిక సేవను గుర్తించిన ఆనాటి నిజాం రాజు స్వయంగా పిలిచి దర్జే అవ్వల్ (నిజాం రాజ్య చందమామ) అనే పురస్కారంతో సత్కరించడం జరిగింది. కాంతయ్య కుమారుడు చందా విజయ్ కుమార్ తన తండ్రి బాటలోనే సి కె ఎం కళాశాల ఇంకో 50 సంవత్సరాల వరకు పేద విద్యార్థులకు అండగా ఉండాలని సికేం కళాశాలను 2023లో గవర్నమెంట్ పరం చేయడం జరిగింది. పేదలకు విద్య, వైద్యం అందించాలనే సత్సంకల్పం కలిగిన కర్మయోగి ఆచార్య చందా కాంతయ్య దాతృత్వం అందిపుచ్చుకొని అదే స్ఫూర్తితో ఆయన కుమారులు కాంతయ్య బాటలోనే నడవడం మాకు చాలా అభినందనీయమైందని తెలిపారు. అనంతరం కళాశాల ఆవరణలో అన్నవితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల పూర్వ విద్యార్థులు సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చందా విజయ్ కుమార్, చందా శ్రీకాంత్ , కుటుంబ సభ్యులు, కార్పొరేటర్లు బసవరాజ్ కుమార్, జోషి, సారంగపాణి, డాక్టర్ వరప్రసాద్ , డాక్టర్ జైపాల్ రెడ్డి , కెప్టెన్ సతీష్ , ఆయేషా, లైబ్రేరియన్ అనిల్ , సూపరిండెంట్ శ్రీనివాస్ , జ్ఞానేశ్వర్ , పాషా, యాదగిరి అతిథి అధ్యాపకులు, ఎన్ సీసీ క్యాడెట్స్ , ఇతర విద్యార్థిని విద్యార్థులు, దేశాయిపేట గ్రామస్తులు, వివిధ సంఘాలకు చెందినటువంటి మిత్రులు అందరూ పాల్గొన్నారు.

### నామినేషన్ కేంద్రాల పరిశీలన

**కోదాడ/రూరల్(నినాదం):**కోదాడ మండల పరిధిలోని గుడిబండ, కాపుగల్లు,గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిమిత్తం ఏర్పాటు చేసిన నామినేషన్ కస్టర్లను ఎన్నికల పరిశీలకులు.కోదాడ రూరల్ సీఐ ప్రతాప్ లింగం, ఎస్సై వేణుగోపాల్ రెడ్డి,కోదాడ మండల పరిషత్ అధికారి ( ఎంపీఓ ) శుక్రవారం పరిశీలించారు. ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించేలా, ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులకు ఆదేశాలు జారీ చేసినారు.

### ఫూలే ఆశయాల సాధనకు బహుజన రాజ్యాధికారమే మార్గం

**నల్లబెల్లి , నవంబర్ 28(నినాదం):**
వరంగల్ జిల్లా నల్లబెల్లి అగ్రవర్ణ బ్రాహ్మణీయ సమాజం శతాబ్దాలుగా కొనసాగించిన అంటరానితనం, వివక్ష, అధిక వడ్డీ, దోపిడీలకు గట్టి ఎదురుదెబ్బకొట్టిన మహాత్మ జ్యోతిరావు ఫూలేఆశయాలను నేటి భారతదేశంలో నిజంగా అమలు చేయాలంటే బహుజనులు రాజకీయ అధికారంలోకి రావడం అనివార్యం అని బీసీహక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి స్పష్టం చేశారు.మండల పరిధి గ్రామపంచాయతీ ఆవరణంలో జ్యోతిరావు ఫూలేచిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం ఈ విషయాలు తెలిపారు. శతాబ్దాల దోపిడీవ్యవస్థ,సమాజాన్ని నిచ్చెన మెట్లలా విభజించి, శూద్రులను అస్పృశ్యులు,అంటరాని వారుగా చేసి గుడి,బడి,భూములకు దూరంగా ఉంచిన బ్రాహ్మణీయ ఆధిపత్యవ్యవస్థ శతాబ్దాలుగా భారత సమాజాన్ని బానిసత్వంలో ఉంచిందన్నారు.ఈ దోపిడీనిధ్వంసం చేయడానికి జ్యోతిరావు ఫూలే దంపతులు తమ జీవితాలను అంకితం చేసినవిప్లవకారులు అని చెప్పారు.విద్యే విముక్తికి శాశ్వత ఆయుధం ,ఫూలే దంపతులసందేశంఅన్యాయ సమాజ నిర్మాణాన్ని చెరిపివేయాలంటే శూద్రులు విద్యావంతులుకావడమే ప్రధాన మార్గం అని జ్యోతిరావు ఫూలే చెప్పిన మాటలను గుర్తుచేశారు.అందుకోసం మహిళలను కూడా విద్యావంతులుగా మార్చే ప్రయత్నంగా మొదటి బాలికాలపాఠశాలలను స్థాపించిన చారిత్రక సంస్కర్తలు ఫూలే దంపతులే అన్నారు.1902లోనేకొల్హాపూర్ సంస్థానంలో 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయించిన సాహు మహారాజ్‌ఫూలే ఆశయాల వారసుడని వివరించారు.నేటికీ కొనసాగుతున్న అగ్రవర్ణ ఆధిపత్య రాజకీయాలు ఇవాళ కూడా అగ్రవర్ణ ఆధిపత్య రాజకీయ పార్టీలు ఎస్సీ, ఎస్టీ, బీసీలను విద్య, వైద్యం, ఉపాధి నుంచి దూరం చేసే కుట్రలు కొనసాగిస్తున్నాయన్నారు.విద్య, వైద్యం, ప్రభుత్వ రంగాల్లో ప్రైవేటీకరణ పేరుతో సాధారణ ప్రజలకుఅవకాశాలు దూరమవుతున్నాయని, ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని మండిపడ్డారు.బహుజన రాజ్యాధికారమే సమానతా సమాజానికి పునాది సామాజిక న్యాయం, సమానత్వం, రాజ్యాంగ పరిరక్షణ నిజంగా పుష్టి చెందాలంటే బహుజనులు రాజకీయ అధికారంలోకి రావడం మాత్రమే పరిష్కారం అని కుమారస్వామి పేర్కొన్నారు.బహుజనులు అధికారంలోకి రావడమేఫూలే ఆశయాల అమలం,దోపిడీ అంతం,అవకాశాల సమానత అని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎంఆర్పీఎస్ నాయకులుపరికి కోర్నేలు,బొట్ల ప్రతాప్‌నాగెల్లి ప్రకాష్,సిపిఐ మండల కార్యదర్శి,కడియాల క్రాంతి కుమార్,కాంగ్రెస్ నాయకులుకొండి అశోక్,పొడేటి కిషోర్ సామేల్,తదితరులు పాల్గొన్నారు.

### చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగాఉండాలని షీ టీం ఎస్సై ఫజల్ ఖాన్ సూచించారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ ఆదేశాలమేరకు షీ టీం ఎస్సై ఫజల్ ఖాన్ భరోసా సంయుక్తంగా జిల్లా కేంద్రంలోని ఎస్ ఆర్ డిజి స్కూల్ లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల నుండి ఫోన్ కాల్స్ వస్తే లిఫ్ట్‌చేయవద్దని, ముఖ్యంగా విద్యార్థిన్లు సోషల్ మీడియాతో జాగ్రత్త గా ఉండాలనితెలిపారు. విద్యార్థినిలు చెడు అలవాట్లకు బానిసలు కావద్దని ఉన్నతశిఖరాలకు చేరుకోవాలని సూచించారు. మహిళల విద్యార్థినుల భద్రతకు ఎల్లవేళలాఅందుబాటులో ఉంటామని అన్నారు. ఎవరైనా మహిళలపై అనుచితంగా అసభ్యంగాప్రవర్తించినట్లయితే ధైర్యంగా షీ టీం కి సమాచారం అందించాలని సూచించారుపిల్లలను చదివించడానికి తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని విద్యార్థినిలుగుర్తించి చదువుపై శ్రద్ధ పెట్టాలని తెలిపారు. స్కూల్ హాస్టల్‌పరిసరాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తలగురించి విద్యార్థులకు వివరించారు.

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శనివారం 7
నవంబర్ 2025


### -ఖలీద్ ఇమామ్ ను పరామర్శించిన మాజీ మంత్రి



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 28 (నినాదం)** వనపర్తి పట్టణంలోని గాంధీ చౌక్ కు చెందిన ఉమ్మడి పాలమూరు జిల్లా జమైతుల్ ఉల్మా అధ్యక్షులు జనాబ్ ఖలీద్ ఇమామ్ అనారోగ్యంతో ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శుక్రవారం ఆయన నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఖలీద్ ఇమామ్ ను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మాజీ మంత్రి వెంట మునీరుద్దీన్, సమద్, సయ్యద్ జమీల్, ఆరిఫ్, జోయేబ్ హుస్సేన్, అలీమ్, అస్లాం, సాదిక్, అక్రమ్ తదితరులు ఉన్నారు

### గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే
### -వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



వనపర్తి ప్రతినిధి, నవంబర్ 28 (నినాదం) తన భార్య సావిత్రిభాయ్ పూలేతో కలిసి బాలికల కోసం దేశంలో మొదటి పాఠశాలను స్థాపించి మహిళలకు విద్యాబోధన చేసిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే అని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. పూలే వర్ధంతి సందర్భంగా శుక్రవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల వివక్షతను తొలగించి సామాజిక సమానత్వం కోసం ఉద్యమించిన సామాజిక కార్యకర్త, వ్యాపారవేత్త పూలే అన్నారు. దళిత వర్గాల అభివృద్ధి, సాధికారత కోసం ముందుకు తీసుకువచ్చి మహిళలకు కూడా విద్య అందించాల్సిన అవసరం ఉందని తన సతీమణి సావిత్రి భాయ్ తో విద్యాభ్యాసం చేయించిన గొప్ప వ్యక్తి పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వాకిటి ఆదిత్య, బి.కృష్ణ, చీర్ల సత్యం, వెంకటేష్, మధుగౌడ్, యాదగిరి, శరవంద, విభూది నారాయణ, వినోద్ గౌడ్, బొంబాయి మన్నెకొండ, పరుశురాం, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ తదితరులు పాల్గొన్నారు

### జనవాసాలకు దూరంగా వైన్ షాపు నిర్వహించాలి

**-ఇండ్ల యజమానులు**



**ధర్మారం నవంబర్ 28, (నినాదం)**
మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో గల మహాత్మా గాంధీ విగ్రహం ప్రక్కన గత కొంతకాలంగా వైన్ షాప్ నిర్వహించడం వలన ఆ చుట్టుపక్కల ఇండ్ల లో నివాసం ఉంటున్న కుటుంబాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున ఇక్కడి వైన్ షాప్ ను జనవాసులకు దూరంగా ఏర్పాటు చేసుకోవాలని అక్కడి ఇండ్ల యజమానులు మిట్టపల్లి చంద్రకాంత్ రెడ్డి, దూడ లచ్చయ్య, రాజ మల్లయ్య, తో పాటు మరికొందరు గురువారం ధర్మారం మండల కేంద్రంలోని గౌతమ బుద్ధ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారి గోడు వెళ్ళబోసుకున్నారు. మద్యం ప్రియులు పొద్దంత, రాత్రంతా వైన్ షాప్ పక్కన ఉన్న సిట్టింగులో మద్యం త్రాగుతూ మూత్రం చేయడం వల్ల ఆ ప్రాంత ప్రజలకు అసౌకర్యంగా ఏర్పడి దుర్వాసనతో అనేక రోగాల బారిన పడుతున్నామని పేర్కొన్నారు. మహిళలు ఇంట్లో నుండి బయటకు వెళ్లాలంటే భయపడుతున్నారని వైన్ షాప్ కు సమీపంలో గాంధీ విగ్రహంతో పాటు చర్చి ఉండడం చేత అక్కడికి వచ్చే భక్తులు అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు. వైన్ షాప్ చుట్టూరా మద్యం సీసాలు గ్లాసులతో నిండిపోవడం విచ్చలవిడిగా మూత్రం చేస్తూ మహిళలకు అసౌకర్యంగా మారినందున నూతనంగా వచ్చే మద్యం షాపును జనవాసులకు దూరంగా ఉంచాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు,జిల్లా కలెక్టర్ కు, పెద్దపల్లి ఎక్స్చేంజ్ అధికారులకు, పెద్దపల్లి ఆర్డీఓ కు, ధర్మారం తహశీల్దార్ కు దరఖాస్తులు చేశామని తమకు తగిన న్యాయం చేసి ఆదుకోవాలని వేడుకున్నారు.

**ఎక్సైజ్ శాఖ తీరే వేరు.....**

ఈ బ్రాండ్ షాపుకు పర్మిషన్ ఇవ్వడం వలన చాలామంది మనోభావాలు దెబ్బతింటున్నాయని ఎందుకనగా మహాత్మా గాంధీ మన జాతిపిత కు అతి సమీపంలో ఈ వైన్ షాప్ ఉండడం వలన అలాగే దాని చుట్టుపక్కల చేపల మార్కెట్ నిర్వహిస్తున్నారు పట్టించుకోని నాథుడే లేడని చాలామంది గాంధేయ వాదులు ఎక్సైజ్ శాఖ పైన అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అలాగే నూతనంగా ఏర్పాటు చేస్తున్న బ్రాండ్ షాపు విషయంలో పలువురి జిల్లా అధికారులకు చుట్టుపక్కల ఇంటి యజమానులు ఫిర్యాదులు చేశారు అలాగే , ఎక్సైజ్ శాఖ వారికి కూడా ఫిర్యాదు చేస్తే వారు ఈ బ్రాండ్ షాపు నిర్వాహకుల విషయంలో చాలా పెద్ద పెద్ద మనుషులు ఉన్నారని ఎక్సైజ్ శాఖ వారు ఫిర్యాదుదారులను బెదిరించినట్లు మాట్లాడడం విస్మయానికి గురిచేస్తుంది. రూల్ ఫర్ ఆల్, ఆల్ ఫర్ రూల్. అనే విషయాన్ని ఎక్సైజ్ శాఖ అధికారులు మరిచి మాట్లాడుతున్నారని, మిట్టపల్లి చంద్రకాంత్ రెడ్డి దూడ లచ్చయ్య రాజ మల్లయ్య లు అంటున్నారు.

## విద్యార్థులకు క్రమశిక్షణ మొదటి మెట్టు

**మహాముత్తారం, నవంబర్ 28(నినాదం):** విద్యార్థులకు క్రమ శిక్షణే మొదటి మెట్టు అని తహశీల్దార్ దండు శ్రీనివాస్ అన్నారు. మహాముత్తారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టై బెల్టులు ప్రధానం చేసే ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మొదటగా క్రమశిక్షణ అనే అలవర్చుకోవాలని, క్రమశిక్షణను అలవాటు చేసుకున్న వారు ఒక మెట్టు పైకి ఎదిగినట్టేనని, ఆ మెట్టే భావితరాలకు పునాది అవుతుందని అన్నారు. మండల విద్యాశాఖ అధికారి మండల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, అలాగే ప్రాథమిక పాఠశాల మహాముత్తారం పాఠశాలను మోడల్ పాఠశాలలుగా ఎంపిక చేసేందుకు ప్రభుత్వానికి సిఫారసు చేసినట్లు అన్నారు. ఈ విషయంలో మండల విద్యాశాఖ అధికారి మందల రవీందర్ రెడ్డి కి పాఠశాల తరఫున విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు టై బెల్టులో ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్ అధ్యక్షత వహించగా పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు లొడియా ప్రకాష్,హాత్కర్ దేవ్ సింగ్ జాటోత్ రామ్ సింగ్ భూక్య మంజుల కే జ్యోతి సిహెచ్ రఘుపతి రెడ్డి జయ మధుకర్ రావు లు పాల్గొన్నారు.

## నామినేషన్ల ప్రక్రియలో పొరపాట్లు నిబంధనలు జాగ్రత్తగా అమలు చేయాలి



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 28 (నినాదం)** నామినేషన్ల ప్రక్రియలో ఏ చిన్న పొరపాటు జరగకుండా ఎన్నికల నిబంధనలను జాగ్రత్తగా అమలు చేయాలని రిటర్నింగ్ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ గ్రామ పంచాయతి రెండో,మూడో దశ ఎన్నికల నామినేషన్ల స్వీకరణపై ఎన్నికల సాధారణ పరిశీలకులుమల్లయ్య బట్టు, వ్యయ పరిశీలకులు శ్రీనివాసులు తో కలిసి సంబంధితరిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి వారి సందేహాలను నివృత్తి చేసిపలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలోరిటర్నింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. అభ్యర్థులు నామినేషన్లను వేసినప్పుడు వారి నామినేషన్ పత్రాలను జాగ్రత్తగాపరిశీలించాల ని సూచించారు. అభ్యర్థుల నామినేషన్ పత్రాల్లో ఎక్కడ ఖాళీగావదలకుండా అన్ని వివరాలను పూర్తి చేయమని వారికి తెలియజేయాలన్నారు. నామినేషన్ వేయడానికి వచ్చే అభ్యర్థితో పాటు మరో ఇద్దరి కంటే ఎక్కువరిటర్నింగ్ అధికారి గదిలోకి రావడానికి అనుమతించవద్దని సూచించారు. ఎన్నికలనిర్వహణకు సంబంధించిన కరదీపికలో ప్రతి ఒక్క పేజీని తప్పకుండా చదవి, అర్థంచేసుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం హ్యాండ్ బుక్ లో నిర్దేశించిన సూచనలమేరకే విధులను జాగ్రత్తగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్ వేసినతర్వాత ఎవరైనా అభ్యర్థులు విత్ డ్రా కోసం వస్తే వారి నుంచి తప్పనిసరిగాఅనెక్షర్ 1 ఫారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నామినేషన్ వేయడానికివచ్చిన అభ్యర్థులు నిర్దేశించిన పత్రాలు తీసుకురాకపోతే వారి నామినేషన్తిరస్కరించకుండా వారికి గడువుతో కూడిన నోటీసు ఇవ్వాలని సూచించారు. అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లను జాగ్రత్తగా పరిశీలన చేయాలనికలెక్టర్ సూచించారు. రిటర్నింగ్ అధికారులు నామినేషన్ కేంద్రాల్లో ఎలాంటిపక్షపాతం లేకుండా వ్యవహరించాలని, ఎన్నికల సంఘం నిబంధనలకు ప్రకారమేనామినేషన్ల ప్రక్రియ నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. సాధారణపరిశీలకులు మాట్లాడుతూ అభ్యర్థుల నామినేషన్ పత్రాల్లో రిటర్నింగ్అధికారులు ఏమి రాయవద్దని సూచించారు. అదేవిధంగా నామినేషన్ ప్రక్రియలోఅధికారులు సమయపాలన పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య, డీపీవో తరుణ్,డిప్యూటీ సీఈఓ రామ మహేశ్వర్, టి వో టి శ్రీనివాసులు, రిటర్నింగ్అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు

## ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై చర్యలు చేపట్టాలి



**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 28(నినాదం)** ఎన్నికల ప్రవర్తన నియమావళిఉల్లంఘనపై చర్యలు చేపట్టాలని, అక్రమ రవాణా, నగదు ప్రవాహం, మద్యపానపదార్థాల కదలికపై ప్రత్యేక నిఘా ఉంచాలని వనపర్తి సిఐ కృష్ణయ్యఆదేశించారు. ఎస్పీ ఆదేశాల మేరకు ఎన్నికల నేపథ్యంలో జిల్లా సరిహద్దులనుపూర్తిస్థాయిలో నిఘా ప్రాంతాలుగా మార్చేందుకు గోపాల్ పేట మండలం బుద్దారంగ్రామ జిల్లా సరిహద్దు చెకోస్టులో శుక్రవారం విస్తృత, కఠిన తనిఖీలునిర్వహించారు. జిల్లా ప్రవేశ మార్గాల్లో ఏ విధమైన అక్రమ రవాణా,అనుమానాస్పద కార్యకలాపాలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యల రూపంలో సీఐబృందం ప్రతి వాహనం, వ్యక్తిని జాగ్రత్తగా వేరిఫై చేస్తూ జీరో టాలరెన్స్విధానంతో తనిఖీలు చేపట్టారు,ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎస్పీ ఆదేశాలనుకట్టుదిట్టంగా అమలు చేయడం మా బాధ్యత అని, ఎన్నికల సమయంలో జిల్లాసరిహద్దులు అత్యంత సున్నిత ప్రాంతాలని, కావున అక్రమ నగదు, మద్యం,ప్రలోభకర వస్తువుల రవాణా ప్రయత్నాలు ఏవైనా జరిగిన వెంటనే కఠిన చర్యలుతీసుకుంటామని చెప్పారు. చెక్‌పోస్టులో విధుల్లో ఉన్న సిబ్బంది ఎటువంటినిర్లక్ష్యం లేకుండా నిరంతర నిఘాతో పనిచేయాలని స్పష్టంగా ఆదేశించారు. జిల్లాలో శాంతిభద్రత కోసం ప్రతి వాహనం, ప్రతి కదలికను పూర్తిగాపరిశీలిస్తామని సీఐ హెచ్చరించారు. ఈ తనిఖీల్లో గోపాల్ పేట ఎస్సై నరేష్ కుమార్, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు

## పకడ్బందీగా నామినేషన్‌ల స్వీకరణ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
స్థానిక సంస్థల ఎన్నికల నేథ్యంలో పకడ్బందీగా నామినేషన్‌ల స్వీకరణ ప్రక్రియ జరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు. మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు 4 మండలాల్లోని గణపురం, కొత్తపల్లిగోరి, రేగొండ, మొగుళ్లపల్లి మండలాల్లోని 82 గ్రామ పంచాయతిలకు 45, 712 వార్డులకు 35 నామినేషన్లు దాఖలైనట్లు తెలిపారు. మొదటి విడతలో 4 మండలాల్లోని 82 గ్రామ పంచాయతీల పరిధిలోని 712 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణను ఈ నెల 27 ఉదయం 10.30 గంటల నుండి 29 సాయంత్రం 5 గంటల వరకు సమయం ఉన్నట్లు తెలిపారు. అభ్యర్థులు ఎన్నికల నిబంధనలను పాటిస్తూ నిర్ణీత సమయంలో నామినేషన్లు దాఖలు చేసేందుకు అన్ని రిటర్నింగ్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షణకు నోడల్ అధికారులు, ఎస్ఎస్టి, ఎఫ్ఎస్టీ, ఎంసిసి టీంలు పటిష్ట పర్యవేక్షణ చేయాలని, ఎన్నికలు నిర్వహణలో ప్రజలు యంత్రాంగానికి సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి విజ్ఞప్తి చేశారు. ఏదేని ఫిర్యాదులు కు 24 గంటలు పని చేయు విధంగా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూము 9030632608 నంబర్ కు కాల్ చేయాలని ఆయన తెలిపారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి అండగా ఉంటా



వనపర్తి ప్రతినిధి, నవంబర్ 28 (నినాదం) నన్ను నమ్మి బీఆర్ఎస్ పార్టీలోచేరుతున్న వారికి అండగా ఉంటానని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిభరోసా ఇచ్చారు. వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపురం మండలం కోతులకుంట తాండ మాజీసర్పంచ్ శ్రీను నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం మాజీ ఉప సర్పంచ్ పాండు నాయక్,ఆయన సతీమణి చంద్రమ్మ తన అనుచరులు 30 మందితో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిసమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికికండువాలు కప్పి నిరంజన్ రెడ్డి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జరిగిన అభివృద్ధిని చూసి మళ్లీ ఇంకింతఅభివృద్ధి జరగాలని పార్టీలో చేరారని చెప్పారు. మాజీ ఉప సర్పంచ్ పాండునాయక్ మాట్లాడుతూ నిరంజన్ రెడ్డి మా తాండాను చాలా అభివృద్ధి చేశారని,రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి కుంటుపడిందని చెప్పారు. మా తాండాఅభివృద్ధి కోసం నిరంజన్ రెడ్డి నాయకత్వం మాకు కావాలని నమ్మి కాంగ్రెస్పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలోబీఆర్ఎస్యకులు నందిమల్ల అశోక్, జాత్రు నాయక్, జోహెబ్ హుస్సేన్, సునీల్వాల్మీకి, చిట్యాల రాము ఉన్నారు. పార్టీలో చేరిన వారిలో రఘు నాయక్, రాములునాయక్, రెడ్డి నాయక్, శంకర్ నాయక్, కిషన్ నాయక్, టింగ్యా నాయక్, మల్లేష్,శ్రీను నాయక్, మోహన్ నాయక్, లక్మన్ నాయక్, శివ నాయక్, హాతీరామ్మ నాయక్,భీంస నాయక్, సంతోష్, వాచ్య నాయక్, లోక్యా నాయక్ మొత్తం 50 మంది చేరారు

### నల్లబెల్లి మండలంలో
## డిసెంబర్ 14న గ్రామీణ ఎన్నికలు
### సర్పంచ్, వార్డు సభ్యుల సాధారణ ఎన్నికల షెడ్యూల్ విడుదల

నల్లబెల్లి, నవంబర్ 28 (నినాదం):
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల పరిధిలోని గ్రామ పంచాయతీలలో సర్పంచ్, వార్డు సభ్యుల 2వ సాధారణ ఎన్నికలు%-%2025 నిర్వహణకు సంబంధించిన పూర్తి ఎన్నికల షెడ్యూల్‌ను అధికారులు ప్రకటించారు. నామినేషన్ల స్వీకరణ ఈ నెల 30న ప్రారంభమవుతుందని ఎంపిడివో డాక్టర్ జె. శుభనివాస్ తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ తేదీ కార్యక్రమం. 30.11.2025 నామినేషన్ల స్వీకరణ ప్రారంభం,01.12.2025 నామినేషన్ల స్వీకరణ కొనసాగింపు, 02.12.2025 నామినేషన్ల స్వీకరణ చివరి తేదీ,03.12.2025 నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటు అయిన అభ్యర్థుల జాబితా ప్రదర్శన, 04.12.2025 చెల్లుబాటు అయిన జాబితాపై అప్పీల్ స్వీకరణ,05.12.2025 అప్పీల్స్ పరిష్కారానికి చివరి తేదీ06.12.2025 అభ్యర్థుల ఉపసంహరణ, తుది అభ్యర్థుల జాబితా ప్రదర్శన14.12.2025 పోలింగ్ రోజు14.12.2025 %-% మధ్యాహ్నం 2 గం. తర్వాత ఓట్ల లెక్కింపు ఫలితాల ప్రకటనక్లస్టర్లవారీగా ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలునల్లబెల్లి మండలంలో మొత్తం 9 క్లస్టర్లలో నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. 1) గ్రామ పంచాయతీ కార్యాలయం నల్లబెల్లినల్లబెల్లి,కొండయిల్‌పల్లిలెంకలపల్లి,2) గ్రామ పంచాయతీ కార్యాలయం రేలకుంట,రేలకుంట,నందిగామ,3) గ్రామ పంచాయతీ కార్యాలయం-% రంగాపూర్‌రంగాపూర్,ముచ్చింపులధర్మారావుపల్లి, ముచ్చింపుల తండా,4) గ్రామ పంచాయతీ కార్యాలయం ,రామతీర్థం రామతీర్థం,అర్వయ్యపల్లిఅర్షనపల్లి,దస్తగిరిపల్లి,5) గ్రామ పంచాయతీ కార్యాలయం , కన్నారావుపేటకన్నారావుపేట,బుచ్చిరెడ్డి పల్లిశనిగరం,6) గ్రామ పంచాయతీ కార్యాలయం , గోవిందపురంగోవిందపురం,మూడు చెక్కలపల్లి,కొండాపురం 7) గ్రామ పంచాయతీకార్యాలయం ,రాంపూర్‌రాంపూర్,మేడపల్లి,ఆసరవెల్లి గొల్లపల్లి,8) గ్రామ పంచాయతీ కార్యాలయం ,నారక్కపేటనారక్కపేట, గుండ్లపహాడ్‌బజ్జుతండా,9) గ్రామ పంచాయతీ కార్యాలయం రుద్రగూడెం,రుద్రగూడెంమామిండ్ల వీరయ్యపల్లి,నాగరాజుపల్లి,నామినేషన్లు పై పేర్కొన్న కేంద్రాలలో మాత్రమే స్వీకరించబడతాయిఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, నామినేషన్ దాఖలు చేసేవారు అవసరమైన పత్రాలు, ధృవపత్రాలు తప్పనిసరిగా వెంట తెచ్చుకోవాలని నల్లబెల్లి ఎంపిడివో శుభ నివాస్ సూచించారు.

### విద్యను కార్పొరేట్ ఉత్పత్తి సాధనంగా మార్చారు
**-పీఓడబ్ల్యూ జాతీయ నాయకురాలు సంధ్య**




**నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 28 (నినాదం) :** దేశంలో విద్యను కార్పొరేటు ఉత్పత్తి సాధనంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మార్చాయని ప్రగతిశీల మహిళా సంఘం పీవోడబ్ల్యూ జాతీయ నాయకురాలు సంధ్య అన్నారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా 23వ మహాసభలు ఆర్మూరు పట్టణంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఆర్మూర్ పట్టణంలోని హనుమాన్ ఆలయం నుండి సివిఆర్ జూనియర్ కళాశాల వరకు వేలాది మంది విద్యార్థులతో విద్యార్థి ప్రదర్శన , అనంతరం భారీ బహిరంగ సభ నిర్వహించారు. సందర్భంగా పీఓడబ్ల్యూ జాతీయ నాయకులు సంధ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం స్వేచ్ఛ, చదువుకునే హక్కు ప్రతి ఒక్కరికి కల్పించిందని అన్నారు. నేడు ప్రభుత్వాలు విద్యాహక్కు చట్టాన్ని నిర్వీర్యం చేశాయని, బడ్జెట్లో విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయింపులు చేస్తూ పేద, మధ్యతరగతి విద్యార్థులకు నష్టం చేయడానికే విద్యకు బడ్జెట్లో తక్కువ నిధులు కేటాయిస్తున్నారని ధ్వజమెత్తారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోయి విద్యార్థులను గిగ్ వర్కర్ లుగా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి ఉద్యమాలపై నిర్బంధం పెంచుతున్నారని, ప్రశ్నించే విద్యార్థులపై కేసు నమోదు చేసి జైల్లో వేస్తున్నారని కేంద్ర ప్రభుత్వాన్నీ విమర్శించారు. దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడానికి హిడ్మా లాంటి పోరాట యోధులను హత మారుస్తున్నారని, ప్రగతిశీల విద్యార్థులు విద్యార్థుల హక్కుల కోసం మహిళలు, ఆదివాసులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా , స్వేచ్ఛకై ఆత్మగౌరవంకై. అసమానతలు లేని సమాజం కోసం పోరాడాలని విద్యారులకు పిలుపునిచ్చారు. పీడీఎస్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి నాగరాజు మాట్లాడుతూ దేశంలో కేంద్ర ప్రభుత్వం విద్యను కాషాయకరించడానికి నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకువచ్చారని, రాష్ట్ర ప్రభుత్వం నేటి వరకు విద్యాశాఖ మంత్రి నియమించలేదని, ఒకవైపు ప్రభుత్వ విద్యను ప్రోత్సహిస్తున్న అంటూనే మరొకవైపు స్కూళ్లను కాలేజీలను మూసివేస్తున్నారని, సంక్షేమ హాస్టల్స్ గురుకులాల్లో అనేక సమస్య నెలకొన్నాయని ఆ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి అమరవీరులు కామ్రేడ్ జార్జి రెడ్డి, జంపాల ప్రసాద్ పోరాటస్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. బహిరంగ సభకి జిల్లా అధ్యక్షులు ఆర్ గౌతమ్ కుమార్ అధ్యక్షత వహించారు, ఈ సభలో ఆహ్వాన సంఘం అధ్యక్షులు పస్క నరసయ్య, ఐఎఫ్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ దాసు, పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, జిల్లా సహాయ కార్యదర్శి ప్రిన్స్, జిల్లా ఉపాధ్యక్షుడు కార్తీక్ వక్తలుగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు, వేలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.

### ప్రజలకు అందని ఆయుష్ సేవలు, ఆయుష్ కేంద్రాల వద్ద నిర్లక్ష్యం, గ్రామస్తులు ఆవేదన.

**నల్లబెల్లి, నవంబర్ 28 (నినాదం):**
వరంగల్ జిల్లా నల్లవెల్లి మండలం లో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సమగ్ర ఆరోగ్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆయుష్ ఆరోగ్య కేంద్రాలు అనుకున్న విధంగా పనిచేయకపోవడంతో స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆయుర్వేదం, హోమియోపతి, యునాని, సిద్ధా, యోగా, నేచురోపతి సేవలు ప్రజలకు చేరవేయాల్సిన ఈ కేంద్రాలు ప్రస్తుతం 'తాళం వేసిన గదుల'లా మారిపోయాయని గ్రామస్థులువ్యాఖ్యానిస్తున్నారు. మేడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఉన్న ఆయుష్ యూనిట్‌లో డాక్టర్లు, ఫార్మసిస్టులు, ఎస్ఎన్ఓలు తరచూ గైర్హాజరవుతున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. రోజూ పట్టణాల నుంచి వచ్చి కొద్దిసేపే ఉండి తిరిగి వెళ్లిపోవడంతో ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేకుండా పోతుందని వారి వాదన. ముఖ్యంగాగత రెండు నెలలుగా ఫార్మసిస్ట్ విధులకు రావడం లేదని, మందులు ఉన్నా వాటిని ఇవ్వడానికి బాధ్యుడు ఎవరూ లేక రోగులు నిరాశతో ఖాళీ చేతులతో వెళ్లిపోతున్నారని అన్నారు. అల్లోపతి%-%ఆయుష్ మధ్య తేడా, ఏ చికిత్స ఏ వ్యాధికి అనుకూలం వంటి అంశాలపై కూడా సిబ్బంది ప్రజల్లో అవగాహన కల్పించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్య కేంద్రాలకు అటాచ్‌గా పనిచేస్తున్న ఆయుష్ యూనిట్ల ఉనికే చాలామందికి తెలియని పరిస్థితి నెలకొన్నదని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజలకు సహజ చికిత్సా విధానాలు, జీవనశైలి మార్గదర్శకాలు, కౌన్సెలింగ్ అందించేందుకు ఆయుష్ సేవలను ప్రారంభించినప్పటికీ, సిబ్బంది నిర్లక్ష్యం వల్ల అసలు ప్రయోజనం ప్రజలకు చేరడం లేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డి ఎం హెచ్ వో దృష్టి సారించి, విధులు నిర్వహించని సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు, సామాజికవేత్తలు డిమాండ్ చేశారు. ప్రభుత్వం సేవ కోసం నియమించిన వైద్యులు కేంద్రాలకే రాకపోతే ప్రజల ఆరోగ్యం ఎవరికి? అని ప్రశ్నిస్తున్నారు.